# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 7




15 తేది పోలిస్ కాల్పులలో సౌత్ స్టేషన్ వద్ద అప్పటికప్పుడే మరణించిన మంగలి కుప్పుస్వామి.

## హిందీవ్యతిరేకోద్యమంకాదు

# సంఘ వ్యతిరేక శక్తుల విశృంఖల విహారం!

## నెల్లూరు తరచు ఈ రౌడీరాజ్యానికి గురిఅవుతుండవలసిందేనా ?

## కాల్పులు - చావులు - దహన భీభత్సాలు

15 తేది కాలేజివిద్యార్థుల హిందీ వ్యతిరేక ప్రదర్శనంగా ప్రారంభమైన వుద్యమం, సంఘ వ్యతిరేక శక్తుల విశృంఖల విహారంగా విపత్కర దశనందుకొని, నెల్లూరుపట్టణాన్ని భీభత్సం గావించినది.

**మూడుసార్లు పోలిస్ కాల్పులు జరపవలసివచ్చింది; యిద్దరు మరణించారు, ఆరుగురు గుండుదెబ్బలకు గురియయ్యారు; నెల్లూరుచరిత్రలో ప్రప్రథమంగా కర్ఫ్యూ విధించబడింది; పదకొండురోజులపాటు 144 సెక్షన్ అమలు జరపవలసివచ్చింది. దక్షిణ రైల్వేస్టేషన్ దగ్ధం గావించబడింది; యితర రైల్వేఆస్తికి విపరీతనష్టం సంభవించింది.**

దాదాపు 36 గంటలసేపు రైళ్లు నిల్చిపోయాయి; ఒక్కరోజు బస్సులు, బండ్లు, రిక్షాలు, కార్లు రోడ్లమీదకు రాలేదు; అంగళ్లు, హోటళ్లు, బంకులు, విద్యాలయాలు అన్నీ మూతబడిపోయాయి; రాత్రింబవళ్ళు జనసాంద్రతతో, రాకపోకలతో కళకళలాడుతుండే నెల్లూరు నగరవీధులు నిర్మానుష్యమైపోయాయి. అరాజకం రాజ్యంచేసింది.

**ఈ కల్లోలం సందర్భంలో 90 మంది అరెస్టుగావింపబడి వారిపై కేసులు రిజిస్టరు చేయబడినట్లు తెలుస్తున్నది.**

కుంటే జరుపుకున్నారు; వుత్సవంమాత్రం వద్దని; వుత్సవంజరుపదలచుకుంటే ట్రంకురోడ్డు, రైల్వేస్టేషన్‌వైపు పోవద్దని, కాలేజినుండి కలెక్టరు బంగళాకువచ్చి హిందీ విషయంలో నివేదికను తనకిస్తే, తాను ప్రభుత్వానికి పంపగలనని ఎంతో దూరం చెప్పారు, బ్రతిమలాడారు. కాని భంగపడక తప్పలేదు. విద్యార్థులు ససేమిరా అన్నారట. దాంతో వారు ఆ ప్రయత్నం విరమించుకున్నట్లున్నది.

15 తేది టవున్‌లో అన్ని కార్యకలాపాలు వాటంతటవే బంద్ అయిపోయినవి. బస్సులు షెడ్లనుండి కదలలేదు; రిక్షాలు, బండ్లు వున్నచోటును వీడలేదు; భోజనపు హోటళ్లుసైతం మూసివేయబడినవి. ప్రయివేటుకార్లుకూడా తిరుగాడలేదు. నెల్లూరు వీధులన్నీ, ప్రదర్శనదార్లకు ఎలాంటి అడ్డంలేకుండా చేయుటకా అన్నట్లు జనవికీర్ణమైపోయినవి. గతంలో ఇటువంటి సందర్భం వచ్చినపుడు విపరీత విపత్కరదశ నందుకోకుండా ఎప్పుడూ పోకపోయినా, 15 తేది వుదయం పరిస్థితిచూస్తే మాత్రం ప్రశాంతంగా గడచిపోగలదే మోనని పించింది. కాని యిది పొరపాటువూహగా,



దహనానంతరం సౌత్ స్టేషన్ శిధిల దృశ్యం.

—తరువాయి 6-వ పేజీలో



నిప్పు పెట్టబడి దహనమవుతున్న నెల్లూరు సౌత్ స్టేషన్

హిందీ ప్రవేశపెట్టడానికి నిరసనగా కాలేజి విద్యార్థులు 11 తేది నుండి సమ్మె చేస్తున్నారు. ఇతర స్కూళ్లను నిర్బంధంగా మూయించారు. సమ్మె అనేవరకు కాలేజీనే మూసివేశారు. దాంతో విద్యార్థులకు మరీ స్వేచ్ఛ దొరికింది. 15 తేది సంపూర్ణ హర్తాళ్ గావించవలసిందిగా విద్యార్థులు ప్రయాడు నాలుగురోజులముందునుండే కరపత్రాలు పంచారు. మద్రాసు విద్యార్థి కార్యాచరణ సమితి 12 తేదినే ఆ రాష్ట్రంలో వుద్యమాన్ని నిలిపివేసి, 13 తేది నుండి ఎక్కడా ఎలాంటి సంఘటన జరుగగని కారణంగా, నెల్లూరులోకూడా హర్తాళ్ వుండబోదని అందరూభావించారు. కాని నెల్లూరు విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించదలచుకొన్నట్లున్నది; నెల్లూరు పేరును దేశంలో కళంకం తెచ్చుటకు కృతనిశ్చయులైనట్లున్నది. సమ్మె, హర్తాళ్ జరుపనే జరిపారు.

కలెక్టరు శ్రీ వల్లియప్పన్ విద్యార్థి ప్రతినిధులను పిలిచి 14 తేది రాత్రి 10 గంటలవరకు చర్చించారు. సమ్మె, హర్తాళ్ జరుపు



నెల్లూర్లో యిప్పుడు జరుగుతున్న
పెద్దమార్పు మీరూ గమనిస్తున్నారా?

CALGAS

మా

కాల్‌గ్యాస్ స్టౌ

ప్రభావంతో పొగ, మసి వుండే పొయ్యిలు పోయాయి, పోతున్నాయి. వంటింట్లు కళకళలాడుతున్నాయి, నెల్లూరు గృహిణులు మెచ్చుకొన్నారు, మెచ్చుకొంటున్నారు.



రెడ్డి & రెడ్డి
రేడియో యింజనీర్సు
నెల్లూరు
ఫోన్: 264

★★★★ ఉచిత ప్రదర్శనకు మా షోరూంకు రాండి. ★★★★

## భూములు మక్తాకు యివ్వబడును

నెల్లూరు తాలూకా రేబాల గ్రామంలో వేంచేసియుండు శ్రీ చెన్నకేశవ పెరుంబ నేయస్వామివారి దేవస్థానం తాలూకు సర్వే నెం 381ఎ/2బి రు యు 1-10 టున్ను
,, 524 యు 3-42 టున్ను
,, 521 యు 0-83 టున్ను

పై భూములు మక్తాకు 1375 ఫసలీ లగాయతు 1379 ఫసలీ ఆఖరువరకు 5 సంవత్సరములకు 4-3-65 తేది మధ్యాహ్నం 2 గంటలకు సదరు దేవాలయం వద్ద బహిరంగ యేలము వేయబడును. మిగత వివరములు ట్రస్టీగారివల్ల తెలుసుకోవచ్చును.

—అల్లూరు శేషాద్రిరెడ్డి,
ధర్మకర్త.

## నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 10 of 62 O. S. 39 of 59
అనంతరాజు సుబ్బరామయ్య —వాది.
1. మోపూరు పట్టాభిరామరెడ్డి వగైరా —ప్రతివాదులు.

ఈ క్రింది షెడ్యూలుదాఖలా ప్రతివాదుల తా॥ స్థిరాస్తి పైనెంబరు డిక్రీ బాకీ క్రింద 1-3-65 తేది బహిరంగముగా పై కోర్టులో వేలం జరుపబడును.

షెడ్యూలు:- నెల్లూరు రిజిష్ట్రేషన్, డిస్ట్రిక్టు యిలాకా ముత్తుకూరు సబ్‌రిజిష్ట్రేషన్‌లోచేరిన నెల్లూరు తాలూకా పొట్టెంపాడు గ్రామంలో ప్రతివాదులకు హక్కుగల స్థిరాస్తి వివరం:- కోరు మాగాణి నెం 173 రు పట్టాదాఖలా సర్వే నెం 34 రు యు 9-20 ట్లలో సమిష్టిన పడమర సగం భూమి యు 4-60 ట్లు యుందుకు కోర్టు నిర్ణయించిన ధర రూ. 12,900/- లు.

—ఆర్. వి. కృష్ణమూర్తి
వాది అడ్వకేటు.

## అమలాపురం ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. 9 of 64 O. S. 134 of 61
బంగారు చిన్న శోభనాద్రిగారి ధర్మసత్రం పాలిట కాకినాడ —డిక్రీహోల్డరు.
కాశీ పెదరామస్వామి వగైరా —జెడ్జిమెంటు డెటర్సు.

పై నెంబరు డిక్రీబాకీకి ప్రతివాదుల తా॥ దిగువ స్థిరాస్తి 8-3-65 తేది పగలు 10 గం. లగాయతు పైకోర్టువారివల్ల వేలం కాబడును.

వేలం ఆస్తి:- అమలాపురం తాలూకా ముమ్మిడివరం సబ్ రిజిష్ట్రరులో చేరిన కొత్తలంక గ్రామం తా॥ (1) యీనాం మెరక రివిజను సర్వే నెం 438/16 రు పూరా యు 0-05 ట్లు (2) గ్రామకంఠం నెం 439/16 రు పూరా యు 0-03 ట్లులో దక్షిణంపైవు యు 0-1½ ట్లు [తూ] దాసరి సత్తెయ్య యిల్లు [ద] దిగువ ప్రతి [ప] రాజవీధి [ఉ] కాశి రామయ్య తాలూకు యీ నెంబరు భూమి. (3) డిటో డిటో నెం 439/17 రు పూరా యు 0-03 ట్లు మొత్తం యు 0-9½ ట్లు భూమి యుందు 3-వ ప్రతిలోవున్న పడమటి సింహద్వారముగల పం ఈ యిటుకల గోడలు పైనగల తాటియాకుల బండాకాయిల్లున్ను యింటికి అంటివున్న సమస్తమున్నూ మొత్తం భూమిలోని సమస్తఫలవృక్షములు సహా నెం O S. 82 of 60 రు తనఖా డిక్రీబాకీకిలోబడి వేలం కాబడును.

—ఎ. వెంకటరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు

జమీన్ రైతు
సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
చందాలు ముందుగా చెల్లించవలెను.

జమీన్ రైతు
శ్రీ క్రోధి మాఘ బహుళ చవితి
శుక్రవారం 19-2-1965

## నెల్లూరు కాల్పులు

ఉన్నట్లుండి మరలా నెల్లూరు ఒక్కరోజు భగ్గునమండింది; చల్లారింది. ఇప్పుడు ప్రశాంతంగావున్నది.

ఈవిధంగా మండడం, చల్లారడం నెల్లూరుకు క్రొత్తగాదు. గతంలో ఎన్నో సందర్భాలలో యిలాంటి దురదృష్టకర అనుభవాలు నెల్లూరీయులకు వున్నాయి. ఎంత అనుభవమున్నా, అవే దుస్సంఘటనలు, అదేవిధంగా పునరావృతమవుతుండడం, విచారాన్ని, విషాదాన్ని, ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. గత సంఘటనలు, గతానుభవాలు భవిష్యత్తుకు మేలుకొలుపులు కావలసిన అవసరం లేదా అనే ప్రశ్నను వుదయింపజేస్తున్నది.

ఆంధ్రరాష్ట్రోద్యమంలో; ఆహారధరల ఆందోళనలో; కాలేజి విద్యార్థుల సమస్యలలో వుద్యమదారులు అనుసరించిన మార్గము, సంభవించిన సంఘటనలు ఒకేరకమైనవి. సమ్మె, హర్తాళ్ తో వుద్యమం ఆగదు. రైల్వేస్టేషన్లకు పోవడం, రైళ్ళను ఆపడం, సిగ్నల్సు ధ్వంసంచేయడం, తీగలు తెంపడం, పోలీసును కొట్టడం, కాల్పులు జరగడం, మనుషులుచావడం– ఇదీ మామూలుగా జరుగుతున్న వ్యవహారం. ఈసారీ యిదే జరిగింది.

15 తేది పరిస్థితిచూస్తే గతానుభవాలనుండి పోలీస్ ఏమీనేర్చుకున్నట్లు కనపడదు. అందువల్లనే టవునుకు అరాజకం తప్పడంలేదు; జిల్లాకు అప్రతిష్ఠతప్పడంలేదు. ఇలాంటిసంఘటనలు తరచుజరుగుతున్నా వాటినివారణకు తీసుకోవలిసిన చర్యలను గూర్చి అధికారులు ఆలోచించడంలేదు, అనధికారనాయకులు ఆ శ్రద్ధపెట్టుకోవడంలేదు. అందువల్లనే సంఘవ్యతిరేకశక్తులు దినదినానికి ప్రబలిపోతున్నవి, బలపడిపోతున్నవి, యిలాంటి అవకాశం దొరకినపుడు విజృంభిస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు ఒకవిధంగా ఒడిదుడుకులులేని ప్రాంతమని ప్రసిద్ధి. ప్రజలుకూడా వుద్రేకులుకారు, తొందరపడేవారుకాదు. అలాంటి నెల్లూరు ఈనాడు రాష్ట్రంలో దుడుకుతనానికి, దౌర్జన్యానికి, సంఘవిద్రోహకార్యకలాపాలకు ప్రధాన కేంద్రమైనదంటే అవమానంతో తలవంచుకోవలసివస్తున్నది. క్రమక్రమంగా ఈసంఘ వ్యతిరేకశక్తుల కార్యక్రమాలు ప్రజల శాంతిభద్రతలకు, ఆస్తిపాస్తులకు ప్రమాదకరంగా పరిణమించినా ఆశ్చర్యం కాబోదు.

అది భాషాసమస్యగాకాని, మరేసమస్యగాకాని ప్రారంభమైనా, కడకు అరాజకరూపాన్ని అందుకొంటున్నదంటే దానికి ప్రబలమైన కారణాలుండక తప్పదు. అవకాశం చిక్కితే ప్రభుత్వాన్ని కలవరపెట్టుటకు కాచుకకూర్చున్న రాజకీయశక్తులు కొన్ని వున్నా; వారికి వుపయోగపడే వర్గాలుకూడా తక్కువకాదని గమనించడం అవసరం. పిరికితోడు, ప్రజలకు అసంతృప్తిని కల్గించే నిత్యజీవితసమస్యలు ఎన్నోవుంటాయి. ఈ అసహనాన్నికూడా జాగ్రత్తగా ప్రభుత్వంమీద ప్రయోగింపచేయడం అసంభవంకాదు. మొన్న భాషావివాదం వెనుకబడిపోయి, విద్యార్థులు తెరమరుగైపోయి, నాయకత్వం దుండగులచేతికిచిక్కి, నెల్లూరు భీభత్సమయిపోయిందంటే, యిలాంటి వుద్రిక్త పరిస్థితులు కల్పించే శాశ్వతవర్గం ఒకటి మెళుకువగా వున్నదనేది స్పష్టం. ఈసారైనా కాల్పులనుగూర్చి మామూలుగాజరిగే విచారణగాకుండా; ఈ పరిస్థితులుతరచుకలుగుతుండుటకుగలకారణాలను పరిశీలించి; భవిష్యత్తులో సంభవించకుండుటలో తీసుకోవలసిన చర్యలు మున్నగువిషయాలను సమగ్రంగా, లోతుగా ఆలోచించి, చర్చించి నిర్ణయించుటకు ప్రయత్నంజరగడం అవసరం. దానికి అధికార అనధికారముఖ్యులతో కూడిన సంఘాన్ని నియమించడం వుపయుక్తంగా వుంటుంది. రాష్ట్రప్రభుత్వం నెల్లూరు సంఘటనలను తీవ్రమైనవిగా పరిగణించి, అలాంటిసంఘాన్ని నియమించగలదనేఆశిస్తాము. ఈవిషయంలో నెల్లూరుపట్టణాన్ని పాతికేళ్లు పాలించిన మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిబాధ్యత యెక్కువ వున్నదనేది వేరుగా చెప్పనవసరంలేదు. ——

## ఈ వారం విశేషాలు

ఈవారంలో నెల్లూరుపేరు అఖిలభారతంలో మార్మ్రోగడమేగాక, పాకిస్తాన్ రేడియోలో, బి. బి. సి. లో వినబడవల్సి వచ్చింది. ఏకారణంవల్లనైతేనేమి, ఏ రూపంలోనైతేనేమి పోలీసు కాల్పుల్లో మనిషి మరణించడమనేదానికి ఒక్కోసమయంలో ఒక్కోవిధంగా వార్తాప్రాధాన్యం వుంటుంటుంది.

' ' '

ఎంతపెద్దసమస్యనైనా పరిష్కారం చేయనక్కరలేకుండానే అది పరిష్కారమైనట్టుగా చూపవచ్చును – మరో పెద్ద సమస్యను రంగంలోకి ప్రవేశపెట్టగలిగేశక్తివుంటే– అని ఒక ప్రముఖ రాజకీయవేత్త చలోక్తిగా పెలిబుచ్చినవాక్యం స్ఫురించకపోదు యెవరికైనా.

ఇన్నాళ్ళు ఆహారసమస్య, అహారసమస్య అనేఅరపులు వినవస్తుండినవి, ఈ హిందీ – నాన్‌హిందీ వివాదాలమధ్య ఆ అరుపులు యెటుపోయాయో! సమస్యలను పరిష్కారంచేయడంలోనేకాదు, కొత్తసమస్యలను సృష్టించడంలోకూడా రాజకీయాల్లో యిమిడివున్నశక్తి గోచరమవుతుంటుంది వొక్కోసారి.

' ' '

భాషాసమస్య మళ్ళీ మెలికలుతిరిగి ఒక కొలిక్కి చేరిందా అనిపిస్తున్నది. మదరాసులో చెలరేగిన వుద్రిక్తత కొద్దిగా సద్దుమణిగింది. ఆంధ్రలో మొలకెత్తిన కవ్వింపుచర్యలు మందస్థాయిలోనే ఆగిపోయాయి. రాజీనామాలుచేసిన కేంద్ర మంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అలగేశన్‌లు వుపసంహరించుకున్నారు. వినోబాజీ ప్రారంభించిన నిరాహారదీక్షను విరమించుకున్నారు. స్పష్టంగా పునరాలోచించే వీలుచేసుకొని మళ్లీ చర్చలకు వుద్యమించారు. భాషావిషయమై ముఖ్యమంత్రుల సమావేశం 23 తేదిన జరుగనున్నది. ఈ సందర్భంలో నెహ్రూ హామీలను ఏదో విధంగా రాజ్యాంగబద్ధంచేసి శాసన ప్రాతిపదిక కల్గించాలనే అభిప్రాయమొకటి ఢిల్లీలో ప్రముఖంగా వినబడుతున్నది. శ్రీ సుబ్రహ్మణ్యం, అలగేశన్‌ల రాజీనామాల వుపసంహరణకూడా యీ శుభపరిణామానికి సూచనగాకూడా కనపడుతున్నది. ప్రధాని శ్రీశాస్త్రి, కామరాజ్ ప్రభృతులు మాట్లాడుకొని ముఖ్యమంత్రుల సమావేశానికి ఒకరోజుముందుగా కాంగ్రెస్ కార్యవర్గసమావేశం 22 తేదిన జరపడానికి నిర్ణయించారు. వీటిల్లో యివన్నీ కూలంకషంగా చర్చించి నిర్ణయంతీసుకుంటారు.

' ' '

ఈవాతావరణంలో 17 తేది ప్రారంభమైనపార్లమెంటు వుభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ హిందీతోబాటు ఆంగ్లాన్ని



భాషారగడలతో హృదయంభారమై ఆరురోజులపాటు ప్రాయోపవేశం చేసి విరమించిన ఆచార్య వినోబాభావే

సహభాషగా అమలుజరిపే ద్విభాషా విధానానికి నాందీసూచకంగా మొదటి 15 నిముషాలు ఆంగ్లంలోమాట్లాడి మిగతాభాగాన్ని పూర్తిచేయవల్సిందని ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్‌హుస్సేన్‌ను కోరగా అయన మిగిలిన ప్రసంగాన్ని హిందీలో పూర్తిచేశారు. రాష్ట్రపతిప్రసంగంలోని ముఖ్యమైన, స్పష్టమైన అంశాలివి: అధికారభాష విషయంలో శ్రీ నెహ్రూయిచ్చిన హామీలను ప్రభుత్వం ఎట్టి మినహాయింపులూలేకుండా చిత్తశుద్ధితో అమలుజరుపుతుంది. హిందీ భాష యూనియన్ అధికారభాష అయినప్పటికీ హిందీతరభాషేతరులు కోరేంతవరకు ఇంగ్లీషు సహభాషగా కొనసాగుతుంది.

' ' '

ఇదిట్లావుంటే రాష్ట్రపతి తమ ప్రసంగాన్ని ఇంగ్లీషులో చదవడంవల్ల ఎస్.ఎస్. పి., జనసంఘంపార్టీలకుచెందిన 45 మంది ప్రతిపక్షసభ్యులు నేడు పార్లమెంటుసభల సమావేశానికి హాజరుకాలేదు. అయితే గతంలో జరిగినట్లు హిందీవున్మాద ప్రదర్శనలుమాత్రం జరగలేదు. దీనివల్ల ఒకటి స్పష్టమవుతున్నది. అధికారభాషగా హిందీ పనికిరాదనేవారున్నట్లే, ఇంగ్లీషు కూడా పనికిరాదనేవారు వున్నారు. ఈ రెండు రకాల తీవ్రవాదులవల్ల దెబ్బతినేది దేశ సమైక్యతే. అందువల్ల ప్రస్తుతానికి ద్విభాషావిధానంగా రెండుభాషలను అధికార వ్యవహారాలకు వాడుకోవడమొక్కటే శరణ్యమనిపిస్తుంది. దక్షిణాదినాయకులు సూచిస్తున్నట్లుగానే పి. ఎస్. పి. నాయకుడు శ్రీ కామత్ గారుకూడా శ్రీ నెహ్రూ

—కొరవ 12.వ పేజీలో

## ఉన్నమాట—

యథార్థవాది

*** ప్రజాప్రభుత్వాలదొక దారి–ప్రజలదొక దారీఅయితే ** జేజేలుకొట్టించుకొని, మంత్రిత్వాన్ని నిల్పుకున్న సుబ్రహ్మణ్యం *** వినోబాజీ ప్రాయోపవేశం**

కేంద్రంలో, రాష్ట్రాలలో వుండేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలు. అంటే ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలన్నమాట. అంటే అధికసంఖ్యాక ప్రజల అభిమానానికి, ఆదరణకు పాత్రమైన ప్రభుత్వాలుగా మనం భావించవలసి వుంటుందన్నమాట. అలాంటప్పుడు ఆ ప్రభుత్వాల విధానాలు, అవిచేసే నిర్ణయాలు ప్రజాభీష్టానికి అనుగుణంగా వుంటాయనే అనుకోవాలి. ప్రజాప్రభుత్వాలు ఒక శాసనంచేసినా, ఒక విధానాన్ని అనుసరించినా ప్రజలు గౌరవంతో తలదాల్చాలి. లేకుంటే వాటిని ప్రజా ప్రభుత్వాలని పిలువలేము; వాటి నిర్ణయాలను ప్రజా నిర్ణయాలక్రింద పరిగణించలేము.

కాని మనదేశంలో పరిస్థితి చూస్తుంటే విచిత్రంగా, విడ్డూరంగా కనపిస్తుంది. ప్రజాప్రతినిధులు చేసే నిర్ణయాలన్నిటిని ప్రజలు అమోదించడంలేదు. ఆమోదించకపోగా వ్యతిరేకిస్తున్నారు, వాటిపై తిరుగుబాటు జేస్తున్నారు. నిన్నమొన్న దక్షిణదేశంలో, ముఖ్యంగా మద్రాసు రాష్ట్రంలో చెలరేగిన కల్లోలమే దీనికి నిదర్శనం. హిందీ సమస్య ఈనాటిదికాదు. ఒక్కవ్యక్తి చేసిందికాదు. అందరూ ఆలోచించిందే, చర్చించిందే, ఆమోదించిందే. మరి, అమలుకు వచ్చేవరకు దానిని ప్రజలు తిరస్కరిస్తున్నారంటే, ఏమనుకోవాలి? ప్రభుత్వ నిర్ణయంలో తప్పుంటే ప్రజాప్రతినిధులు దాన్ని వ్యతిరేకించివుండాలె, ప్రభుత్వ విధానానికి ప్రజలు సుముఖులుగా లేకుంటే, ఆ విషయాన్ని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తెచ్చివుండాలె; ప్రభుత్వంచేత ప్రజా సమ్మతకరమైన నిర్ణయం చేయించివుండాలె. ప్రభుత్వనిర్ణయం సముచితమైనదనుకుంటే దాన్ని ప్రజలచేత అంగీకరింపజేసివుండాలె. మరి అది యిదీ ఏదీ లేకుండా, నిర్ణయం జరిగిన తర్వాత దానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిఘటన వస్తున్నదంటే ఏమి చెప్పుకోవాలె? పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యులు ప్రజాభిప్రాయాన్ని గమనించడంలేదా? గమనిస్తె, అవిషయాన్ని పార్టీతో ప్రభుత్వంతో చెప్పడంలేదా? చెప్తే ప్రభుత్వం వినడంలేదా? లేక, ప్రభుత్వ విధానంలో తమకు విశ్వాసం లేక, అది వెల్లడించలేక, తమ పదవిని కాపాడుకొనుటకు నోరెత్తకుండా మిన్నకుంటూ, యిలాంటి ప్రజా వ్యతిరేకతను తెచ్చిపెడుతున్నారా? ప్రభుత్వ నిర్ణయాలపట్ల విశ్వాసముండి, అది ప్రజలకు వ్యతిరేకమని తెలిసి, ప్రజంముందుకు పోలేక, ప్రభుత్వం అండన నిల్వలేక విపరీత పరిస్థితిని తెచ్చిపెడుతున్నారా? వీటిలో కారణమేదోకాని, ప్రజాప్రతినిధులు ప్రజా ప్రతినిధులు అనిపించుకోవడంలేదు; అకారణంగా ప్రజాప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా గౌరవాన్ని పొందడం లేదు.

లేకుంటే కొద్దిమంది ప్రతిపక్షులు ప్రభుత్వాన్ని వుపిపారేయడమేమిటి? పరిపాలనను స్తంభింపజేయుడమేమిటి? కడకు ప్రభుత్వంలొంగి రాజీ బేరాలకు రావడమేమిటి? మద్రాసు సంఘటనలు విన్నపుడు, నెల్లూరు పరిస్థితిని చూచినపుడు, హృదయం కలతచెందిపోతుంది. మనకుం

—కొరవ 12-వ పేజీలో

## లోకసంచారి

# రష్యా-చైనాలు, ఉత్తర వియత్నామ్-కొరియాలు ఏకమైపోయినవి-ఈ ప్రచారంలోని వాస్తవం ఏమిటి?

రష్యాప్రధాని ఉత్తరవియత్నాం వెళ్ళినప్పుడు, ఆసియానుండి తిరిగివచ్చేటప్పుడు పెకింగ్‌లో దిగి, ఎర్రచైనా ముఖ్యులతో సంప్రదించివచ్చినాడు. మావో-ఆయనతో ఒక ప్రత్యేకమైన ఫోటోగ్రాఫ్‌లోకి మహా సంబరంతో వచ్చినాడని తెలిసింది. ఉభయులు ప్రత్యేకంగా సంప్రదించుకున్నారట. ఇందులో యొక్కవ ఆ ప్యాయత కన్పించెనట.

అక్కడనుంచి వచ్చినతర్వాత కోసిగిన్ ఈవిధంగా సందేశాన్ని పంపినాడు: 'నాకు మీరు ఆ మితౌర్యాహంతో, ప్రీతితో స్వాగతమిచ్చి, నన్ను సత్కరించారు. కృతజ్ఞుడను. చైనాప్రజలు, చైనా కమ్యూనిస్టుపార్టీ యింకా యెన్నో విజయాలు సాధింతురుగాక! మనపార్టీలు, దేశాలు, అంతర్జాతీయ సోషలిస్టు (అంటే కమ్యూనిస్టు-లో. సం.) కూటమి కలిసికట్టుగా కృషి చేయుగాక! మనపుద్యమం బలవత్తరమౌగాక!' ఇటువంటి సద్భావంగల సందేశం రష్యానుండి చైనాకువెళ్ళి చాలాకాలమయినది.

ఉ. వియత్నాంలోవలెనే ఉత్తరకొరియాలో కూడా రష్యానియంతకు గొప్ప సత్కారం లభించింది. లోగడ, చైనాకోటాటుగా ఆసియాలు రష్యా 'పరారీ' పద్ధతిని ఖండించినది. ఇప్పుడివి రష్యాపట్ల ప్రేమను చూపుతున్నది.

• • •

అందువలన రష్యా-చైనాలు, ఉత్తర వియత్నాం-కొరియాలు ఏకమైపోయినవని కొందరు విమర్శకులు భావిస్తున్నారు. ఎప్పటికైనా వారంతా నొకటేనని మేము చెప్పలేదా?- అనికూడా వీరు వాదిస్తున్నారు, ప్రచారంచేస్తున్నారు.

కాని, రష్యామర్మాన్ని తెలిసినవారికి దగ్గరిమిత్రులైనవారు మరొకవిధంగా వ్రకటిస్తున్నారు: 'పెకింగ్‌లోని మిలిటరీ దుస్సాహసాన్ని, అమెరికా దూకుడును వియత్నాంరంగంలోఆపింది, వీరిద్దరిఆట కట్టించడానికి రష్యా పూనుకున్నది. అంతేగాక ఉత్తరవియత్నాం అధిపతి హో-చి-మిన్ భౌగోళికహేతువుచేత చైనాపిడికిలిలో తానుండిపోయిన పద్ధతిలోనుండి విముక్తి పొంది, ఇతరమైన ఎర్రటి రాజ్యకూటమిలోకి తిరిగిరావలెనని తాపత్రయపడుతున్నాడు.'

రష్యా అమెరికాదర్యను ఖండించిన పదములలో ఒకటి-రెండు కఠినమైనవిగా వున్నప్పటికీ, ఆ ప్రకటన కేవలం హెచ్చరిక. అమెరికాతో సఖ్యతను పెంచుకోవలెననే రష్యాసద్భావాన్ని తుంచివేసేయత్నం యేదీచేయవద్దనే విజ్ఞప్తికూడా ఆ ప్రకటనలో వున్నది.

• • •

ఇందులో మా అభిప్రాయం: 'రష్యా-అమెరికాలమధ్య తెగతెంపులు కానంతవరకు అశాజ్యోతి కన్పిస్తూనేవుంటుంది'.

జాన్సన్ సమయస్ఫూర్తి గలవాడు. కోసిగిన్ చూపిన ఆదరాన్ని, సహనాన్ని మెచ్చి, నాడు క్యూబాలోనుంచి తన మహామారణ సామగ్రిని క్రూషెవ్ ఉపసంహరించినట్లే, నేడు ద. వియత్నాంలోనుంచి ఆయన తనసైనిక-నౌకాదళాలను ఉపసంహరించగలడు. కాని, రెండురంగాలకు ఒకతేడా వున్నది.

క్యూబాలోని ఫిడెల్‌కాస్ట్రో ప్రభుత్వం గట్టిది. రష్యా సాయుధ సంపత్తివల్లనే అది మనలేదు. అందువలన, రష్యా సామగ్రి యావల బడినప్పటికీ అదిబెక్కు చెదరలేదు. పైగా, చైనా ఎంత కవ్వించినా, అది రష్యాకు ఎదురుతిరగలేదు. ద.వియత్నాంలో

—తరువాయి 8 వ పేజీలో



'జవహర్ జ్యోతి'కి 12 తేది నెల్లూరు పెన్నానదివద్ద స్వాగతమిచ్చి వుత్సవంగా సింహపురికి కొనితేబడుతున్న దృశ్యం.
(ఫోటో: ఎతిరాజ్.)

# సుబ్రహ్మణ్యంవంటి వివేకి చేయవలసినపనియేనా?

కంచెయే చేనుమేసినది. హిందీ విషయంలో ఈ సంగతి సామ్యశ్రీయైన మన ప్రధానికి స్పష్టంగా విదితమై వుంటుంది. అటువంటప్పుడు దక్షిణాదిన హిందీకి విరుద్ధంగా జరిగిన ధీకర్మానికి మనం ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

మొరార్జీదేశాయి, మద్రాస్ ముఖ్యమంత్రి భక్తవత్సలం మినహాయించి, మాకు తెలిసినంతవరకు మన ప్రధానికి అండగానిల్చిన మహానాయకులెవ్వరూ లేరు.

ఎట్టుమెతనేమి పెరియార్ పగసాధించాడు. ఏ హిందీకోసం తన్ను రాజాజీ పట్టిబంధించెనో, ఆ హిందీ వద్దని ఆ రాజాజీ ద్వారా (తొందరవద్దనే మిషతో మిత్రమాణిక్యమైన కామరాజ్ ప్రభృతులద్వారా) పల్కించినాడు. (పెరియార్-ద్రవిడకజగం నాయకుడు ఇ.వి. రామస్వామి నాయకర్. పెరియార్ అనగా పెద్దవాడు. ఈ బిరుదం సార్థకమైనది.)

కాలాన్ని ఇందుకేననుకుంటాం చక్రానికి పోల్చింది!

ఇప్పుడిక ఏంచేసినా ఒకటే.

కారణమేమంటే, జాతీయ దృక్పథంతో ప్రాజ్ఞులంతాకలిసి హిందీభాషను జాతీయభావగా పెంచి పోషిస్తూ, ఈ వుద్యమాన్ని సవాల్‌చేసే దుష్టశక్తులను జాతీయ ప్రభుత్వం(ప్రభుత్వాలు) అణచివేయవలెను. లేనప్పుడు, దక్షిణాది లేక రాజాజీలేక ద్రవిడమున్నేత్రకళగం అంగీకరించేవరకు హిందీని తప్పించటం తప్పదు. దక్షిణాదికే అపకారం కలుగుతుంది. కలగనీయండి. పెదర్మానికీ, పెద్ద రోగానికీ మందేది?

గాంధిమహాత్ముని బోధననుసరించి, జాతీయావశ్యమ భాషగా హిందీని మనం పరిగణించినాము. అధికారం మనకు సంక్రమించగానే, జాతీయభావం సన్నగిల్లింది. హిందీని జాతీయ సింహాసనంమీదనుండి దల్లగాదించి, దానిని అధికారభాషగా మాత్రమే చేస్తామన్నాం. అంతట, జాతీయభాష-అధికారభాష అనే పదముల తాత్పర్యంమీద గొప్ప తర్జనభర్జన జరిగింది. జాతీయభాషగా హిందీని కాకుండా జేయడానికి ఈర్ష్య, అసూయ ప్రాంతీయంగా ఉపకరించినవి.

అంతట అధికారభాషకుమాత్రం హిందీ యోగ్యత ఎట్టిది?-అని ప్రశ్నించినారు. కావున, ఆంగ్లంతోబాటు హిందీని ప్రవేశపెట్టి చూడండి, అన్నారు. హిందీమీద నిర్లక్ష్యభావం కలిగేట్లుచేశారు. వీరికి ఆవైపునుంచి 'హిందీభక్తులు' తోడ్పడినారు! అటుకు, పోనీలే 'కలుపుగోలుభాష'గా (link language) వుంటుందని కొందరన్నారు.

కడకు, ఆంగ్లం-హిందీ రెండూ సహవాసంగా అధికారభాషలుగా వుంటాయన్నారు.

ఆ మార్గాన్ని అమలుచేయబోగానే మళ్ళీ గడబిడ ఆరంభమైనది. నానా బీభత్సం వచ్చింది.

అనగా, గంగవలె హిందీ "శంభుని శిరంబందుండి శీతాద్రి .............. అందుండి పవనాంధోలోకమందేరె"! నిజముగా పెక్కుభంగులుగదా వివేకభ్రష్ట సంపాతముల్!

మాసంగతి నీకప్పుడే తెలిసెనా భర్తృహరీ! ద్రష్టవుగనక తెలిసివుంటుంది!

• • •

ఈ పంక్తులువ్రాసే సమయంలో అందిన దుర్వార్తలు రెండు: విచ్చలవిడిగా చెలరేగిన హిందీ - విరుద్ధ దౌర్జన్యవాదుల చేత ఇద్దరు పోలీస్ సబ్-ఇన్స్పెక్టర్ల సజీవ దహనం- కేంద్రమంత్రివర్గంనుంచి మద్రాస్ మంత్రులిద్దరి రాజీనామా. మంత్రులిద్దరిలో ఒకరు శ్రీ సి. సుబ్రహ్మణ్యం. టి. టి. కె. సైతం వైదొలగునా?

రాజీనామాలకిదే సమయమా? భాషా విషయమైన హామీలను (నెహ్రూ ప్రధానిగా యిచ్చినవి) రాజ్యాంగంలో భాగం చేయకుండానే, వాటిని అమలుపరచే ఒక సూత్రాన్ని వెతుకుదామని బయలుదేరిన

—తరువాయి 8 వ పేజీలో

## వాలం... వాలం...
దీక్షిబ్రహ్మరి


# మాలసైడ్ 50%

★ ★ ★

## ఉత్తమమైన, విశేషగుణయుక్తమైన, నిరపాయకరమైన క్రిమిసంహారకమందు

### మాలసైడ్ 50%
(మలాథియాన్ 50%)

క్రిమి సంహారకమందును తయారుచేసి అందమైన టిన్నులలోవుంచి అమ్మకానికి ప్రవేశపెట్టినామని తెలియజేయుటకు ఎంతో సంతసిస్తున్నాము.

### మాలసైడ్ 50%

ఆపిల్, నిమ్మ, ద్రాక్ష, మామిడి వగైరా 40 రకాలకు పైగావున్న పండ్లతోటలను; నిమ్మ, కాలీఫ్లవర్, వంగ, బెండ, వుల్లగడ్డ, గెనుసుగడ్డ, టొమేటో; జొన్న వగైరా 50 రకాల కూరగాయలు, పైర్లను ఆశించు తెగుళ్ళ, కీటకాలనుండి పూర్తి రక్షణ కల్గించును.

### మాలసైడ్ 50%

నిరపాయకరమైనది; దీనిని నిర్భయంగా వుపయోగించవచ్చును. పండ్లు, కాయలు వగైరాల కోతకు ఒకటినుండి మూడురోజులు ముందుకూడా చల్లవచ్చును. దీనివల్ల ఎలాంటి ప్రమాదమూ వుండదు.

### ఎండ్రిన్ 20%

మా ఎండ్రిన్ 20% ఇప్పటికే రైతాంగం ఆదరణను పొందినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. ఈ సంవత్సరం ఆంధ్ర ప్రభుత్వానికి రేటు కాంట్రాక్టుపద్ధతిపై మా ఎండ్రిన్ 20% ను సరఫరాచేశాము.

మా వస్తువులన్నీ "నాగలి" గుర్తును కలిగివుంటాయి.

ఇతర వివరాలకు, వ్యాపార లావాదేవీలకు మా సోల్ సెల్లింగ్ ఏజంట్లయిన "ఆంధ్ర బోరామిల్లు అండ్ గ్లాస్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ" నెల్లూరు-2. వారిని సంప్రదించండి.

## ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్సు (ప్ర) లిమిటెడ్-నెల్లూరు 2

# ఆఫీసుల్లో కాంగ్రెస్ ఎన్.జి.ఓ., కమ్యూనిస్టు ఎన్.జి.ఓ.లంటూ ఏర్పడితే ఎట్లా?

## ఉద్రేకపరులు అతివాదులుకాక, సమర్థులు బాధ్యతాయుతులు ఇలాంటి సంస్థల స్థానాలు ఆక్రమించడానికి దోహదమీయాలె!

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డిగారు ఎన్. జీ. ఓ. సంఘం నాయకత్వం గురించి చేసిన ప్రసంగాలపై, ఆ సంఘం కార్యవర్గం ఆమోదించిన తీర్మానం జమీన్‌రైతు పాఠకులు యిప్పుడో చూసి వుంటారు.

ఆ తీర్మానం లో, తమ సంఘాన్ని కమ్యూనిస్టుసంస్థఅని, దానికి వ్యతిరేకంగా కాంగ్రెసు నాయకత్వంక్రింద ఎన్. జీ. ఓ. లను వ్యవస్థీకృతం చేయడానికి ప్రదేశ కాంగ్రెసులో ఒక ప్రత్యేకశాఖ నొకటి ఏర్పాటు చేస్తామని తిమ్మారెడ్డిగారు ప్రకటించిన అభిప్రాయాన్ని పూర్తిగా ఖండిస్తూ, ఇందువల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ప్రమాదం ఏర్పడింవని, యిది అత్యంత శోచనీయమైనస్థితిఅని, పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం చాలాపటిష్ఠమైనసంస్థ. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడమేకాక, వీరి ఆందోళన ఫలితంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర, జిల్లా జాయింట్‌స్టాఫ్ సమితుల్లో ఈసంఘ ప్రతినిధులకు ప్రాతినిధ్యం ఇచ్చారు. పరిపాలన పద్ధతులు, నిబంధనలు, వ్యవస్థకు సంబంధించి, ఈసంఘం ఏర్పాటు చేసిన పలు గోష్ఠులలో ఉన్నతాధికార్లు, మంత్రులు పాల్గొన్నారు, ఉపన్యాసాలు ఇచ్చారు. అయినా ప్రభుత్వానికి ఇంతవరకూ కనపడని ప్రమాదం ఈ సంఘం కారణంగా, తిమ్మారెడ్డిగారికేం కనపడుతున్నదో తెలియదు.

అయితే రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం ప్రస్తుత నాయకత్వంలో కమ్యూనిస్టు అనుకూలధోరణి లేక పోలేదు. చాలాకాలం వరకు కాంగ్రెసుకు అనుకూలంగానో, లేక జాతీయభావాలుకలవారి నాయకత్వం క్రిందనే ఈసంఘంవుండేది. నాకు జ్ఞాపకమున్నంతవరకు 1958 లో జరిగిన ఎన్నికల్లో శ్రీరాములుగారు మొదటిసారి కార్యదర్శిగా ఎన్నికయారు. వేతనాల హెచ్చింపుకోసం వీరు ఆందోళన సమ్మె చేసినప్పుడు, వీరిపైనా, ఉపాధ్యాయులకు నాయకత్వం వహిస్తున్న వి. పి. రాఘవాచారి ప్రభృతులపైన ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంది. ఈ సంఘానికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపును విరమించడమేకాక శ్రీరాములు, రాఘవాచారి తదితర్లను, ఉద్యోగాల్లోనుంచి తొలగించడానికి చట్టం, రాజ్యాంగం సమ్మతించవు కాబట్టి, వారికి

**మా హైదరాబాదు విలేఖరి**

వేరేవిధమైన డిపార్టుమెంటల్ నిషేధాలు విధించారు. దూరప్రాంతాలకు బదిలీలు చేశారు. దానిమీద ఎన్.జీ.ఓ.ల సంఘం తమ సంస్థ గుర్తింపును తిరిగి పొందేటందుకు హైకోర్టులో రిట్‌పిటీషన్‌వేసి, తమ కనుకూలమైన తీర్పును పొందడం, ప్రభుత్వం తరువాత ఏవో కొన్నిషరతులపై సంఘాన్ని గుర్తిస్తూ మళ్లీ ఉత్తర్వులు చేయడం వగైరా జరిగిపోయాయి. గత మూడు నాలుగు సంవత్సరాలలో ఎన్. జీ. ఓ. ల సంఘం, ప్రభుత్వంమధ్య వాతావరణం ఎంతగా మారిపోయిందంటే, శ్రీరాములుగారు (ఇప్పుడాయన ఎన్. జీ. ఓ. ల సంఘానికి అధ్యక్షుడు) "లీవ్" పైన పూర్తికాలం సంఘ కార్యక్రమంకోసం వినియోగించు కొనడానికి ప్రభుత్వం సమ్మతించింది.

దేశం కమ్యూనిస్టు చైనా యుద్ధప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు; కనీసవేతనాలు పొందే ప్రభుత్వోద్యోగులు ఇలాంటి పరీక్షా సమయంలో తమవిధులను సక్రమంగా నిర్వర్తించి తమ దేశభక్తిని ప్రదర్శించే సమయ మాసన్నమైనదని ఈ సంఘం ప్రబోధించడమేకాక ఆచరణలో ఫలితాలు కనపడడానికికూడా తోడ్పడింది. నిజానికి ఉన్నతపదవుల్లోవుండి, పెద్దవేతనాలు పొందుతున్న అధికార్లు, ప్రజలకు నాయకత్వం వహిస్తున్నవారు నిరాశాజనకంగా ప్రవర్తించారేకాని ప్రభుత్వ గుమాస్తాలు, నూపరింటెండెంట్లుకాదు.

ఇంతకూ గమనించవలసిందేమిటంటే, ప్రభుత్వ యంత్రాంగంలో అవకతవకలు, న్యాయవిరుద్ధమైన కార్యపద్ధతులు, అసమర్థత, అవినీతివుండి; వీటివల్ల బాధపడుతున్న వర్గాలను పరిరక్షించే నాయకత్వం కాని అవకాశంకానీలేని నిస్పృహాత్మకమైన వాతావరణంలోనే తీవ్రవాదులైనవారినాయకత్వం అవతరించడానికి అనుకూలమైన వాతావరణమేర్పడుతుంది.

స్వాతంత్ర్యంవచ్చి 17 సంవత్సరాలైనప్పటికీ బూజుపట్టిన పరిపాలనా పద్ధతులను మనపాలకులు మార్చకపోగా, అందులో తాముకూడా ఒకభాగంగా మారిపోయారు. ఈరోజుల్లో, ప్రభుత్వపాలనా యంత్రం పనిచేస్తున్న పద్ధతి ప్రకారం చూస్తే, యు. డి. సీ. లు ఎల్. డి. సీ.లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారని భావించవలసి వుంటుంది. ఏ ఫైలుపైనా బాధ్యతగల అధికారి క్లార్కు నోటు లేనిదే సంతకం పెట్టడు. ఏ విషయమైనా, రూల్సుకు అనుకూలమో వ్యతిరిక్తమో చెప్పవలసింది

—తరువాయి 10.వ పేజీలో


**1964-65 బోనసు వత్సరం!**

ఎల్‌ఐసి వారి ఆస్తుల విలువ మదింపు 1965 మార్చి 31వ తేదీకి జరుగుతుంది. ఆ మదింపు తేదీనాడు పూర్తి బీమా మొత్తానికి అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నీ లాభాలలో భాగం పంచుకొనుటకు అర్హత కలిగి వుంటాయి.

1963 మార్చి 31వ తేదీకి జరిగిన నాల్గవ మదింపువల్ల ప్రకటించిన హెచ్చు బోనసు రేట్లు యీ క్రింది విధంగా వున్నాయి:

| పూర్తి జీవిత భీమా: | ఎండోమెంటు భీమా: |
|---|---|
| రు 17.50 వెయ్యికి సాలుకి | రు 14.00 వెయ్యికి సాలుకి |

1965 మార్చి 31వ తేదినాడు పూర్తి భీమా మొత్తానికి మీ పట్టా అమలులో వుండేలా చూడడం మీకే లాభదాయకం. ఆ తేదీకి ముందుగానే లాభాలతోగల పట్టాను తీసుకొనడంకూడా ప్రయోజనకరం. ఎందువల్లనంటే, యీ క్రొత్త పట్టా ఒక సంవత్సరం బోనసుకు అర్హత కలిగి వుంటుంది.

మీరు బీమా చేసిననాడే మీకు రక్షణ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ASP/LIC/63-22 TEL


## రైతులోకం

# భాస్వరపు ఎరువులు

## మన వరిపంటకు వరప్రసాదంలాంటివి; మన గాదెలు నింపేవి!

బాపట్ల వ్యవసాయకళాశాల వ్యవసాయ క్షేత్రములో జరిపిన పరిశోధనల ఫలితముగా భాస్వరపు ఎరువులను వరిచేలకు లాభదాయకముగా ఉపయోగించవచ్చునని తేలింది. అమూల్యమైన ఈ ఫలితాన్ని ఆచరణలో పెట్టి అధికమైన వరిపంటను పండింపవలసినబాధ్యత మనఆంధ్రదేశపు రైతులపైన వున్నది. దీనివలన ఆంధ్ర రాష్ట్రంలో వరిపంట సగటుఉత్పత్తి ఎంతగానో పెరుగగలదు.

### సరియైనపాళ్ళలో భాస్వరపు ఎరువుల వాడకం

సూపర్‌ఫాస్ఫేటునుండిలభించే ఫాస్ఫారిక్ యాసిడ్ ఎకరానికి 0, 15, 30, 45 మరియు 60పౌనుల వంతున లభించేటట్లు 5 విధములుగా వాడిపరీక్షలు కొనసాగించబడినాయి. వీటిలో ఈక్రింది మూడు విధములైన పరీక్షలు జరుపబడినాయి.

1. ఊడ్పుకి 4 రోజులు ముందు ఆఖరుసారి దమ్ముచేసేటప్పుడు దానిలో ఫాస్ఫేటు చల్లబడినది. తరువాత దీనిని పారలతో బాగా కలియబెట్టడం జరిగింది.

2. ఫాస్ఫేటును అదే నేలనుండితీసిన మట్టితో కలియబెట్టి, దానితోకలిపి వుండలుచేసి ఆవుండలనునేలపైభాగమునుండి 3 అంగుళముల లోతున- అనగా నాటిన వరిమొక్క యొక్క వేళ్ళకు అందుబాటులో వుండేటట్లు వుంచడం జరిగింది.

3. పైవిధముగాచేసిన ఫాస్ఫేటు వుండలను నేలలో 6 అంగుళములలోతున వరి మొక్క వేళ్ళకు అందునట్లు వుంచడంకూడా జరిగింది.

దమ్ముచేయడానికి ముందు పైవిధముగా ప్రయోగమునకు కేటాయించబడిన చెక్కలలో 2000 పౌనుల పచ్చిరొట్టను- నగరికేసరిని-ఉపయోగించడం జరిగింది. ఈవిధముగా ఎన్నుకొనిన భూమి ఒండ్రు మట్టితో సారవంతమైనది. ఊడ్పుజరిగిన 30 రోజుల తర్వాత పచ్చిరొట్టతోసహా 30 పౌనుల నత్రజని లభించేటట్లు అమోనియం సల్ఫేటు వేయబడింది. ఈ పరిశోధనలను జరిపేటప్పుడు వరిసాగుకు గుంటూరు జిల్లాలో అమలులోవున్న ఇతరపద్ధతులన్నీ అవలంబించబడినవి. సూపర్ ఫాస్ఫేటుని ఎక్కువగా ఉపయోగించడంవలన పంట ఎక్కువగా పండటమేకాకుండా మంచిగడ్డి కూడా అయింది. అంతకుమించి సూపర్ ఫాస్ఫేటు వుపయోగించినప్పుడు యింకా ఎక్కువపంట పండింది. ఐతే, ఎకరానికి 45 పౌనుల ఫాస్ఫారికాసిడ్‌ను ఉపయోగించినప్పుడు అన్నిటికంటే (2, 646పౌ) ఎక్కువ పంటపండింది. ఎకరానికి 15 పౌనుల ఫాస్ఫారికాసిడ్‌ను ఉపయోగించినప్పుడు, 60 పౌనుల ఫాస్ఫేటునుపయోగించినప్పుడు పండినపంటకంటే ఎక్కువ పంట పండింది.

గడ్డివిషయములో ఎకరానికి 0 నుండి 60 పౌనుల ఫాస్ఫారికాసిడ్‌ను ఉపయోగించుతూ పోయినట్లైతే ఆ విధముగానే గడ్డికూడా ఎక్కువ అయింది.

ఎకరానికి 30 పౌనుల ఫాస్ఫారిక్‌యాసిడ్‌ను సరఫరాచేసే సూపర్‌ఫాస్ఫేటును ఉపయోగించినట్లైతే ఎక్కువ ఫలితాలు కన్పించాయి. దీనివలన ఎకరానికి 46.61 రూపాయల నికరలాభం వచ్చింది. ఎకరానికి వరుసగా 45, 15 మరియు 60 పౌనుల ఫాస్ఫారికాసిడ్ లభించే సూపర్‌ఫాస్ఫేటు నుపయోగించినపుడు వరుసగా రు.41 89, రూ. 40 లు మరియు రూ. 21.14 నికర లాభం లభించింది. అందుచేత సూపర్ ఫాస్ఫేటు రూపములో మనం వుపయోగించవలసిన భాస్వరము ఎకరానికి 30 పౌనులు (సుమారు 200 పౌనులు సూపర్ ఫాస్ఫేటు) వుంటే మనము మంచి ఫలితాలను సాధించగలుగుతాము.

ఈ పరిశోధనలు సాగించిన 3 సంవత్సరములలోనూ, మట్టివుండల రూపంలో కాకుండా సూపర్ ఫాస్ఫేటును వెదజల్లినట్లయితేనే మంచిఫలితాలు వచ్చినట్లు

—తరువాయి 10.వ పేజీలో

## జనవాణి

### కొత్తకాంగ్రెస్‌వాది అభినందనలు

మీపత్రికలో నన్నుగురించి నాలుగు మంచిమాటలు వ్రాసినందుకు నా కృతజ్ఞత తెల్పుతున్నాను. మీరు ఆశించిన రీతిగా నేను కృషిసల్పగలనని హామీయిస్తున్నాను. మీరువ్రాసిన కొన్నివిషయాలు వాస్తవవిరుద్ధమైనా నేను వాదనలోకి దిగదలుచుకోవడం లేదు...కాంగ్రెస్ సంస్థకోసం కృషిచేయడం, దానిపటిష్ఠతకు తోడ్పడం, ఆరోగ్యకరంగా దాన్ని తీర్చిదిద్దడం నాధ్యేయంగా వుంచుకోగలను...

స్వాతంత్ర్యపోరాటంలో, జమీందారీ వ్యవస్థ నియంతృత్వానికి యెదురీది మీపత్రిక నిర్వహించిన గురుతరమైనపాత్ర నాకు బాగాగుర్తే. గాంధీ, నెహ్రూల ఆర్థిక ప్రవచనాలను వ్యాప్తిచేయడంలో మీపత్రిక ప్రముఖపాత్ర నిర్వహించాలనీ, తద్వారా ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడాలని సలహాయిస్తున్నాను, అభిలషిస్తున్నాను.

హైదరాబాదు -కె. వి. రాఘవరెడ్డి

*

### జి. ప. ఏవింగ్ టీచర్లకు మోక్షంలేదా?

నేటి ఆహారధరలు, దినుసులు ఉపాధ్యాయులకష్టాలు జి. ప. వారికి తెలియనివికావు. ఈ పరిస్థితుల్లో జి. ప.వారు మాకేం దానధర్మంచేయమని అడగడంలేదు. మాకు న్యాయంగారావల్సిన ఇంక్రిమెంట్లు దయచేయిస్తే ఉపాధ్యాయులకష్టాలు కొంతైనా తీరగలవు, కొంతైనా తృప్తిపడతారు.

ఉదాహరణకు చూడండి- నేను జి.ప. వారి 21-8-61 తేది పలానా ఆర్డరు ప్రకారం నియమించబడి నాలుసూలాలన పనిచేస్తున్న ఏవింగటీచరును. ఇంతవరకు

—తరువాయి 10.వ పేజీలో



# * పంచాయతీపుస్తకాలు, ఫారాలసమస్య: వెంకటాచలం సమితి తీర్మానం
# * ఈదగాలిమంచినీటిస్కీముకు 40వేలు
# * మైకా డెకాయిటికేసు త్రోసివేత
# * ముత్తుకూరుస్కూలుభవనం: ఏ.సి.
# * చిల్లకూరులో 15 వరికుప్పల దగ్ధం

### వెంకటాచలం సమితి

సమితి సర్వసభ్య సమావేశం శ్రీ వేమిరెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతన 6 తేది జరిగింది.

సమితి 1964–65 సవరింపు బడ్జెటు, నాల్గవప్రణాళికను ఆమోదించినపిమ్మట; ఈదగాలి మంచినీటిసరఫరా పథకానికి రూ 40,000ల గ్రాంటును మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. సమితి కార్యాలయావరణంలో 15 సెంట్ల భూమిని తపాలకార్యాలయ నిర్మాణానికి పోస్టల్‌శాఖకు యిచ్చుటకు అంగీకరించబడింది. సమితిలోని పది పంచాయతీల పరిపాలనా నివేదికలు ఆమోదింపబడినవి.

పంచాయతీలకు ఫారములు, పుస్తకములు ప్రభుత్వం నిర్ణయించిన ప్రెస్‌నుండి సరిగానప్లయికావడంలేదని; కావున నెల్లూరులోని నెల్లూరు ప్రింటర్సుఅసోసియేషన్‌వారి వద్దనుండి కొనుటకు అనుమతించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం గావించబడింది.

పంచాయతీల పుస్తకాలు, ఫారాలు సరఫరాకు సంబంధించి ప్రభుత్వ కేటాయింపు అస్తవ్యస్తంగా, అననుకూలంగా వుంది. నెల్లూరుజిల్లాలోవున్న పంచాయతీలన్నీ గోదావరిజిల్లాలోని ప్రెస్‌నుండి తెప్పించుకోవాలట! నెల్లూరులో ప్రభుత్వానుమతిపొందిన సరఫరాదార్లు వుండగా; ఏ క్షణంలోనైనావచ్చి కావలసిన పుస్తకాలు తీసుకపోయే సౌకర్యంవుండగా ఎక్కడో అందుబాటులేని, అడుగుటకు వీలుగాని గోదావరిజిల్లానుండి తెచ్చుకోమనడం ఎంత సమంజసంగావుందోచూడండి! దీని వల్ల పంచాయతీలకు యెంతశ్రమో, యెంత ఖర్చో, ఎంత వృధా కాలయాపనో – దూరానవున్న ఆ ప్రెస్సు సకాలంలో సరఫరా చేయనప్పుడు అదెంత అసౌకర్యమో ప్రభుత్వం గమనించినట్టులేదు. నెల్లూరు జిల్లాలోని పంచాయతీలు నెల్లూరుప్రింటర్సు అసోసియేషనునుండి తెచ్చుకునే వీలు కల్పించవలసిందిగా జిల్లా పంచాయతీ చేంబరు మహాసభకోరింది. ఇప్పుడు వెంకటాచలంసమితికూడా కోరుతున్నది. ప్రభుత్వము జిల్లాపంచాయతీలకు ఈ సౌకర్యాన్ని వెంటనే కల్గించడం అవసరం.

### మైకా డెకాయిటీ కేసు

15–2–62 తేది రాత్రి చిల్లకూరు రామచంద్రారెడ్డి మరికొందరు నంబరులేని లారిలోపోయి, కృష్ణ మైకామైనులో ప్రవేశించి, మారణాయుధాలతో అప్పటి పనివానిని బెదరించి, గోడౌనుతాళం పగులగొట్టి, రూ 10,000 ల విలువగల మైకాను దొంగిలించి తీసుకపోయారని; సదరు మైకా మరురోజు గూడూరులో చెన్నారెడ్డి వీరారెడ్డి మైకాకంపెనీలో పట్టుపడినట్లు బడిందని సదరు రామచంద్రారెడ్డి, వీరారెడ్డిగారలపై ఇం. పీ. కో. 395, 412 సెక్షన్లక్రింద సైదాపురం పోలీస్ మోపిన నేరాలను గూడూరు జుడిషియల్ సెకండు క్లాస్ మేజిస్ట్రేటు విచారించి, సాక్ష్యం ప్రాసిక్యూషన్ కేసును బలపరచలేదని అభిప్రాయపడుతూ, ముద్దాయిలను నెల్లూరు జిల్లాసెషన్సు కేసు విచారణకు పంపుటకు ఆధారంలేదనిభావిస్తూ, ముద్దాయిలను డిశ్చార్జిచేస్తూ గత 30 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా ఒకటవ ఎ. పి. పి. శ్రీ ఎం. వి. చలపతిరావు; మొదటిముద్దాయికి శ్రీ పాపారావు నాయుడు (నెల్లూరు), రెండవముద్దాయికి శ్రీ వాకాటి సుబ్బరామరెడ్డి (గూడూరు) వాదించారు. —మా గూ. వి.

### ముత్తుకూరులో ఏ. సి.

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కృష్ణాపట్నం ఓడరేవు సందర్శనార్థం

—కొరవ 11 వ పేజీలో



జిల్లా మార్కెటింగు సొసైటీవారి ఏ. సి. సహకార రైసుమిల్లు భవనాలకు ప్రవేశోత్సవం జరుపుతున్న ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి., ఏ. సి., మార్కెటింగుసొసైటీ అధ్యక్షుడు శ్రీ గువ్వల వెంకటసుబ్బారెడ్డిగారలుకూడా చిత్రంలో కలరు.

# ఒంగోలు కాలేజి కమిటీ గ్రూపు రాజకీయాలు

## కళాశాల అభివృద్ధిపట్ల శ్రద్ధలేదు: అధ్యాపకులకు సక్రమంగా వేతనాలులేవు!

(మా ఒంగోలు విలేఖరి)

శ్రీ సి.ఎస్.ఆర్. శర్మ కళాశాల కమిటీ సమావేశం 7 తేది జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతినిధిగా శ్రీ రామచంద్రరావుగారుకూడా సమావేశంలో పాల్గొన్నారు.

సంవత్సరారంభంలో ప్రిన్సిపాల్‌గారిచే తొలగింపబడిన శ్రీ బి. దేవదాస్ గారినే తిరుగా వైస్‌ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ కమిటీ నిర్ణయించింది. దేవదాస్‌గారు తొలగింపబడిన తర్వాత వైస్‌ప్రిన్సిపాల్‌గా కాకినాడనుండి వచ్చిన శ్రీ సీతారామయ్యగారు వ్యవహరిస్తుండినారు. కొందరు అధ్యాపకులపై ప్రిన్సిపాల్ తీసుకొన్న క్రమశిక్షణ చర్యను కమిటీ సమర్థిస్తూ తీర్మానించింది.


ఈ కళాశాల పాలకవర్గ పరిస్థితి ఏమాత్రం బాగులేదు. కమిటీలో పాత సభ్యులేకాని, విస్తృత ప్రాతినిధ్యానికి అవకాశంలేదు. ఉన్న సభ్యులుకూడా రెండు వర్గాలుగా చీలి బలాబలాల ప్రదర్శనకు పూనుకుంటారు. ప్రిన్సిపాల్‌గారుకూడా ఒక ముఠా పక్షపాతిఅనే అపవాదు వినిపిస్తున్నది. కళాశాల ఆరంభించినంతగా, అవసరానికి తగినట్లు అభివృద్ధి చెందడంలేదు. అధ్యాపకులకు నాలుగు నెలలకొకసారి కూడా వేతనాలు ముట్టడంలేదు. ప్రభుత్వం నుండి ఏదో గ్రాంటురాగా 11 తేది రెండు నెలల జీతాలుమాత్రం చెల్లించారట. కాలేజిలో క్రమశిక్షణలేదు. అధ్యాపకులలో అసక్తిలేదు. ఈ పరిస్థితి మారకుంటే కాలేజి అభివృద్ధి చెందడం కల్ల.

కమిటీవారు తాలూకాలోని వదాన్యుల నుండి విరాళాలుసేకరించి భవనాలు తది

—కొరవ 11.వ పేజీలో




3 తేది గూడలివద్ద జరిగిన ఇండో–అమెరికన్ హాస్పిటల్ శంకుస్థాపన ఫలకంముందు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, మిస్ ఎ. ఎల్. గ్రూసియస్, రెవరెండ్‌జోయల్‌మేయర్ ప్రభృతులు చిత్రంలో కలరు.



# ప్రభుత్వమనేది కొన్ని గంటలు అదృశ్యం కాగానే వార్తాలోకాన్ని ఆవరించిన నెల్లూరు

లోకలిప్పుడు తెల్పినంతవరకూ నెల్లూరు విద్యార్థులకుగాని, మామూలు జనానికిగాని యే భాషమీదా అనవసరమైన ద్వేషాలు గాని, అవసరమైన అంతులేని ప్రేమలు గాని లేవు. హిందీపైన ప్రత్యేకంగా ఈర్ష్య అనేదికూడా యెవరిలోనూ వున్నట్టులేదు. నగరంలో హిందీ సినిమాలువస్తే ముందుగా కాలర్లు యెత్తుకొని యెగబడి చూసేది వీరే. సిలోన్ రేడియోలో హిందీ సినిమాపాటల్ను రోజూ అదేపనిగా విని ఆనందించేదివీరే. అయితే హిందీ సినిమాలపై, హిందీ సినిమా పాటలపై యిన్ని కనపడుతుందే మోజును ఆధారం చేసుకొని అదంతా హిందీభాషపై వారు కనపరుస్తున్న మక్కువ అని యెవరైనా అంటే అదిఅర్థంలేనిమాట అంటాను.

అయితే యీ "హిందీవ్యతిరేకవుద్యమాలు" అని చెప్పబడుతున్న వాటికర్థమేమిటి? ఇంతకూదేశంలో హిందీరాజ్యమేలబోతున్నదనే విషయం యెంతో ముందుగా తెల్పిందేగదా! పదిహేనేళ్లక్రితం, 1950 లోనే హిందీ అధికారభాషగా ప్రవేశపెట్టబడిన శాసనం రానేవచ్చిందిగదా! 1963లో ఇంగ్లీషును అధికారభాషా ప్రయోజనాలకు

—కొరవ 11 వ పేజీలో

CORPORATION BANK

SAVE REGULARLY AT

Offers interest on term deposits per annum at

6% and $6\frac{1}{2}$%

For 4 Years For 5 Years

74 Branches at your service.

THE CANARA BANKING CORPORATION LTD.

Regd. office: UDIPI

Admn. office: MANGALORE

# నెల్లూరు అల్లర్లు

(మొదటి పేజీ తరువాయి)

గాంధీబొమ్మ కోర్కెగా బయల్దేరింది.

## విద్యార్థుల వుత్సవం

విద్యార్థులు గుంపుగా ట్రంకురోడ్డు వెంట బయలుదేరారు. దాదాపు గీ వేలకు పైగానే వుండారు. అయితే యీ గుంపులో అంతా విద్యార్థులేనా? విద్యార్థేతరులెవరూ లేరా అంటే సరియగు కొంతభాగం అక్కడక్కడా కలవకపోలేదు. హిందీ వ్యతిరేక నినాదాలిస్తూనుండగా బయలుదేరారు. ముందువరసల్లో విద్యార్థులు పట్టుకొన్న బోర్డులుకొన్ని యిలా వుండేవి: 'హిందీ డౌన్ డౌన్'; 'కేంద్రంలో ఆంధ్రమంత్రులు సంజీవయ్యయు, రఘురామయ్యలు రాజీనామాలివ్వాలి'; 'కృష్ణజిల్లా విద్యార్థులు కరేజా లేనివారు'; 'హిందీ సామ్రాజ్యవాదం నశించాలి' అని మొక్కవభాగం ఇంగ్లీషులో వ్రాసిన అక్షరాలతోవున్న బోర్డులువచ్చుకొని, ఇంకా ముందువరుసలో గడ్డిబొమ్మనొకదానిని గడకుకట్టి వూరేగించారు. ఈ గడ్డిబొమ్మ యేమిటంటే—కొందరు 'లాల్‌బహదూర్‌శాస్త్రి' అని, మరికొందరు 'హిందీ రాక్షసి' అని చెప్పుకోవడం వినిపించింది. ఇట్లా నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్లిన విద్యార్థులగుంపు గాంధీబొమ్మదగ్గర ఆగి, శిలావిగ్రహంలోవున్న మహాత్ముని సాక్షిగా ఆ గడ్డిబొమ్మకు నిప్పంటించారు, అంతా చప్పట్లుకొట్టారు. ట్రంకురోడ్డులో ఎక్కడా మద్యుకైనా పోలీసువుకూడా తెరచివుండని సందువల్ల యీ వుత్సవప్రవాహం ట్రంకురోడ్డుగుండా దశదశగా నడిచిపోయింది. ట్రంకురోడ్డు మలుపుతిరిగి, కనకమహల్ కూడలికి చేరుకొనేసరికి ప్రక్కన నేతాజీ ట్రైనవాక్కుకే తెరచివుండడంతో విద్యార్థులు కొందరక్కడ గుంపుచేరి గల్లంతు చేశారు. బోర్డులాగేసి, గేటుకొంచం చిందరవందరచేసి గలభాచేసేసరికి ఆ ట్రైనుమూసేసి తాళాలువేసుకున్నారు.

## నార్త్‌స్టేషన్‌లో అల్లర్లు

సుబేదారుపేటకు విద్యార్థులగుంపు చేరుకునేసరికల్లా నెల్లూరు పెద్దరైల్వేస్టేషన్‌లో యేదో పెద్దగొడవ జరుగుతున్నదనేవార్త కొందరిచెవిలోపడ్డది. ప్రదర్శన ప్రశాంతంగానే నేతాజీవిగ్రహందగ్గరకు చేరుకున్నది. అక్కడనుంచి ఏ. బి. ఎం. కాంపౌండులోకికొందరు, మరికొందరు స్టేషన్‌వైపుకు, మరికొందరు రైలుకట్టమీక్కి గూడ్సుషెడ్‌కు యెవరిదారినవారు చేరుకున్నారు. స్టేషనంతా చెల్లాచెదరు చేయబడివుంది. స్టేషన్‌పై రాళ్లవర్షం కురుస్తున్నది, తూర్పునుండి పడమటివైపుకు. ప్లాట్‌ఫారంమీద ఆగివున్న విజయవాడ-గూడూరు ప్యాసింజరు ఖాళీపెట్టెలమీద హిందీవ్యతిరేకనినాదాలువ్రాసి, కిటికీగ్లాసులు పగులగొట్టబడి వున్నాయి. ఈ అల్లరంతా యెంతోసేపు క్రితమే అక్కడచేరినగుంపు చేసిందే. స్టేషనులోవున్న ప్లాట్‌ఫారంతీగలు తెంపేసినారు, ప్లాట్‌ఫారం గోతగడియారం ధ్వంసంచేశారు. టీ స్టాలు, పుస్తకాలషాపు చిందరవందర చేయబడ్డాయి. ప్రారంభంలో పోలీసు తక్కువసంఖ్యలో చేరివున్నా క్రమంగా రిజర్వుదళంకూడా దిగింది. ప్లాట్‌ఫారంమీదకు జనాన్నిదూసుకోనిరానీకుండా గట్టిప్రయత్నంచేసింది. రాళ్లవర్షంలో పోలీసులకుకూడా కొన్ని దెబ్బలుతగిలాయి. గుంపు స్టేషన్‌కు చేరువగా చేరుకోవాలని రాళ్లవర్షం ప్రారంభించింది. స్టేషన్ చుట్టుప్రక్కల చేరివున్న జనంచూస్తే చుట్టూ జనప్రవాహం గడ్డకట్టినట్లుగా కనపడింది. పోలీసు పిలుగాకు బాష్పవాయువు వదిలింది. గుంపులు చెల్లాచెదరులవుతూ మళ్లీ చేరువకు చేరుకుంటుండడం జరిగింది. జనం అంతా గూడ్సుషెడ్‌ప్రాంతంగా దక్షిణవైపు కేంద్రీకృతమైంది. కొద్దిసేపటికి కలెక్టరు శ్రీ వల్లియప్పన్, ఎస్. పి. శ్రీ కృష్ణమాచారి ప్రభృతులవచ్చిచేరారు. కరకు సిగ్నల్‌వైర్లుత్రెంపుతూ, సిగ్నల్ చెక్కలెక్కి లైట్లు పగులగొట్టుతూ దక్షిణదిశవైపు దృష్టిసారిస్తూ కదులుతూంది వారు. అరాచకం వుధృతంకావడంచూసి కలెక్టరు వల్లియప్పన్ పిలిపించినట్లున్నారు-ఇద్దరు విద్యార్థిప్రతినిధులువచ్చారు. వారికి కలెక్టరు హితవుచెప్పారు - విద్యార్థులను యీ గుంపులోనుంచి వదిలి వెళ్ళిపొమ్మని వాళ్ళుకూడా క్రమంగా వైదొలగుతూ వచ్చారు. గుంపులో కొందరు క్యాబిన్ షెడ్‌యొక్క నానాగల్లంతుచేశారు. క్యాబిన్ షెడ్ చెక్కమెట్లను కాల్చాలనిచూశారు. గుంపంతా క్రమంగా దక్షిణంవైపుకు త్రోసుకొనిపోతూవచ్చారు.

రైలుకట్టక్రింద, బ్రిడ్జిక్రింద కొంత గడబిడ రేగింది, బ్రిడ్జిక్రింద యేవోకొన్ని పక్కలు, హిందీ సినిమాపోస్టర్లుపడేసి నిప్పంటించారు; తారుడబ్బాదొర్లించి నిప్పంటించారు. ధగధగమంటలులేచాయి. మళ్లీ బాష్పవాయువు ప్రయోగంతో క్రమంగా గుంపు చెల్లాచెదురైపోయింది. జనందృష్టి దక్షిణాభిముఖమై, అందరూ అటుసాగడం మొదలుపెట్టారు: నార్త్‌స్టేషన్‌లో పోలీసు-గుంపుకు దాదాపు రెండుమూడుగంటలసేపు ఘర్షణ జరిగింది.

## గమనార్హమైన విషయాలు

నార్త్‌స్టేషన్ సంఘటనలకు సంబంధించి ఒకటి రెండువిషయాలు యిచ్చట చెప్పవలసివుంటుంది. టవున్‌లో కాలేజివిద్యార్థుల వుత్సవం ప్రారంభంకాకముందే, స్టేషన్‌లో వేలాదిజనంచేరిపోయి వుండడం గమనార్హమైనవిషయం. అంటే విద్యార్థుల వుద్యమం అనరాగా తమవిశ్వరూప ప్రదర్శనానికి, విశృంఖల విహారానికి సంఘవ్యతిరేకశక్తులుముందుగానే సిద్ధమైవుండినవన్న మాట! ఇదిగాక, ఆరోజు వుదయాన్నే కోవూరువైపునుండికాబోలు ఒకలారీనిండా మెరికలవంటి యువకులువచ్చి స్టేషన్‌వద్ద దిగారట. లారీలోనుండి ఒకవ్యక్తి సినిమా ఫీట్‌వలె క్రిందికిదూకడం, మిగిలినవారు అతనిని వెంబడించడం, స్టేషన్‌లో కల్లోలం మితిమీరడం జరిగాయట. ఈలారీఎవరిదో, అందులోవచ్చినవారు ఎవరో, ఎచ్చటివారో పోలీస్ గమనించగలిగిందో లేదో తెలియదు. కోవూరువైపునుండి వచ్చింది యథార్థమైతే, అందులో వచ్చినవారెవరైనది వూహించదగిన విషయంగా వుండదు.

## సౌత్‌స్టేషన్‌లో సంకుల సమరం

పోలీస్ బలగము, అధికార్లబృందమూ అందరూ నార్త్‌స్టేషన్‌లో వుండిపోగా; సౌత్‌స్టేషన్‌లో అనూహితమైన విధంగా పోలీసు-అల్లరిగుంపులమధ్యసంఘర్షణభీషణంగా సాగింది. ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రారంభమైన ఈ సంఘర్షణ, సాయంకాలం 6-30 వరకు రెప్పపాటు వ్యవధికూడా లేకుండా సంకులంగా జరుగుతూనే వుండినది. ఇచ్చట ఇందుకూరుపేట ఎస్. ఐ. వెంకయ్య ఆధ్వర్యాన, పదివన్నెండుమంది కానిస్టేబుల్స్‌తప్ప యింకెవ్వరూలేరు. గుంపునుండి కురిసిన రాళ్లవర్షానికి వారి శరీరాలు నలిగిపోయాయి. లాఠీచార్జిచేశారు, హెచ్చరించారు, వుత్తతోటాలుకాల్చి బెదురు పెట్టుటకు ప్రయత్నించారు... ఎంతజేసినా గుంపు చెదిరిపోలేదు. మరింత వుధృతంగా మూడుదశలనుండి పోలీస్‌పై ముట్టడిని ప్రారంభించారు. దిక్కుతోచని వుద్రిక్తస్థితి ఏర్పడింది. కాల్పులు సాగించి తమ్ముతాము రక్షించుకోవడమో, లేక అరాజకవాదుల చేతిలో ఆహుతికావడమోతప్ప పోలీస్‌కు గత్యంతరం లేకుండాపోయినట్లుంది. పోలీస్ గురిపెట్టికాల్చింది. ఒకవ్యక్తి అచ్చటికప్పుడే మరణించాడు. ఇంకిద్దరు గాయపడ్డారు. అందులోకూడా ఒకరు ఆస్పత్రిలో మరణించారు.

కాల్పులకుకూడా పరిస్థితి అదుపుకురాలేదు. గుంపు అచ్చటనుండి కదలలేదు. పెట్రోలుపోసి సౌత్‌స్టేషన్‌కు నిప్పుపెట్టారు. అచ్చటున్న సబ్‌ఇన్‌స్పెక్టరును, కానిస్టేబుల్సును ఆ మంటలలో వేస్తామని హూంకరించారు. కాల్పులుజరగడం తెలిసి నార్త్‌స్టేషన్ ప్రాంతంలోవున్న పోలీస్, రిజర్వు అధికార్లందరూ యిచ్చటకు వచ్చేశారు. అప్పుడే నెల్లూరుచేరిన కలెక్టరు శ్రీ శ్రావణకుమార్‌కూడా ధైర్యంగా జనప్రవాహాన్ని చీల్చుకొని తీపులో సేరుగా రంగానికివచ్చి నిల్చున్నారు. బాష్పవాయువు తేబడింది. ప్రజలలోమాత్రం వుద్రిక్తత తగ్గలేదు. సాయంకాలం అయ్యేవరకు సౌత్‌స్టేషన్ ప్రాంతం జనార్ణవంగానేవుండింది. రైలుకట్టంతా జనంతోనిండిపోయింది. పదిపదిహేను వేలమంది వుండవచ్చు. ఎన్నోసార్లు బాష్పవాయువుప్రయోగించారు. లాఠీచార్జి జేసారు. నిష్ఫలమైపోయింది. స్టేషన్‌కు ఉత్తరంగావున్న వంతెనవద్ద పట్టాలుపీకి, దాన్ని పడగొట్టాలనే ప్రయత్నం కనపడింది. అధికార్లపై హతంజేసే తెగింపు వాతావరణం ఏర్పడింది. సాయంకాలం తిరుగా రెండుసార్లు కాల్పులు జరిగాయి. ఐదుమంది గుండుదెబ్బలకు గురియయ్యారు. అందరూ ఆస్పత్రిలో చేర్పబడ్డారు. వీరిలో ఒకరైన ఏడెం కృష్ణారెడ్డి, ఆనాటి అల్లర్లో వీరవిహారం చేసినవ్యక్తి అంటారు. మూడవసారికాల్పులు జరపడం, చీకటి పడడంవల్ల క్రమంగా గుంపులు పల్చబడ్డాయి.



నెల్లూరు రైల్వేస్టేషన్ సౌత్ కేబిన్ సమీపంలో రైలుకమ్ములపై అల్లరిమూకచే అడ్డంగా వరుసబడిన స్లీపర్లు

## సబ్ ఇన్‌స్పెక్టరును చంపే ప్రయత్నం

సౌత్ స్టేషన్ వద్ద మొదటిపర్యాయం కాల్పులు జరిగినతర్వాత, వుద్రిక్తప్రజవెనుకవుండిన నవాబుపేట సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రామమోహనరావును పెట్రోలుపోసి సజీవదహనం గావించాలని ప్రయత్నించిందట. అతనిని కొట్టారని, అతను తప్పించుకొని పారిపోయి లీలామహల్‌లో దూరి, ప్రాణాలురక్షించుకున్నాడని తెలుస్తున్నది. అతనికి రక్షణయిచ్చారనేకోపంతో జనం లీలామహల్ అద్దాలన్నీకూడా పగులగొట్టారట.

## విద్యార్థులపై దాడి

తమను రంగంలోదింపి, తుపాకులకు ఆహుతి జేసి, తప్పించుకొనిపోయారనే ఆగ్రహంతో కాలేజివిద్యార్థులపై కొందరు దౌర్జన్యం జరిపారు. ఈ ఉద్యమం మొదటిదఫా కాల్పుల తర్వాత ప్రారంభమైనట్లుంది. కాల్పులలో స్టేషన్‌వద్దనే ప్రాణాలు కోల్పోయినవ్యక్తి సోదరుడు కాలేజివిద్యార్థులపై నిప్పులుకక్కుతూ అరచాడని, దాంతో విద్యార్థులపైదాడి ప్రారంభమైనదని అన్నారు. సెహరా హోస్టల్లోదూరి సమయానికి అచ్చటున్న విద్యార్థులనుకొట్టారు. యడ్లవారివీధిలోని రాఘవరెడ్డి బిల్డింగును ముట్టడించారు. మరికొన్నిరూములు కూడా ఈ విధంగానే ముట్టడింపబడినవట, ఈదెబ్బతో కాలేజి విద్యార్థిఅనేవాడు మధ్యాహ్నంనుండి వీధుల్లో కనపడకుండాపోయాడు. తమశక్తి తెలుసుకోకుండా, రాగల పరిణామాలు గుర్తించకుండా దూకిన విద్యార్థులకు మంచి శాస్తి జరిగిందనే అందరు సంతోషించారు.

## పోస్టాఫీసు, కాలేజి

ఆరోజు మధ్యాహ్నం పెద్దపోస్టాఫీసుమీద ముట్టడిజరిగింది. కిటికీల గ్లాసులు పగులగొట్టారు. తగులబెట్టుటకు పెట్రోలుకూడా సిద్ధంచేసుకున్నారట కాని, సమయానికి పోలీస్ రావడంవల్ల ఆ ప్రమాదం నివారింపబడింది. లేకుంటే అనూహితమైన భీభత్సం జరిగివుండేది. పోస్టాఫీసు ఆరోజు పనిచేయలేదు. తలుపులు బిగింపబడి అప్రమత్తంగానే వుండినారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ రామకృష్ణ పోస్టాఫీసుకు వచ్చి జాగ్రత్తచర్యలు జరిపారు.

ఆరోజు మధ్యాహ్నం వి. ఆర్. కాలేజిమీదకూడా దాడిజరిగింది. ఎవరో పుణ్యాత్ములు నివారించారు. లేకుంటే కాలేజి కాలేజి క్రొత్తగా కట్టుకోవలసివచ్చేదట. అప్పటికే ఒకటిరెండు బల్లలు, బోర్డులు తెచ్చి రోడ్లోవేసి నిప్పుపెట్టారు. దాడిసమయంలో కాలేజిలోవుండిన ప్రిన్సిపాలు, తదితర లెక్చరర్లు సురక్షితంగా తప్పించుకపోవడమే సమస్యఅయిందట. పోలిస్‌రక్షణకు ప్రిన్సిపాలుగారు ఫోన్‌చేస్తే, జవాబేలేదట!

## కర్ఫ్యూ, 144 సెక్షన్

మొదటిసారి కాల్పులు జరిపేవరకు టవున్‌లో 144 సెక్షన్‌కూడాలేదు. ఆరోజు మధ్యాహ్నం 1-30 గంటలకు తాలూకా మేజస్ట్రేట్ శ్రీ అల్‌ఫ్రెడ్ 144 సెక్షన్ 18 తేదివరకు అమలులోవుండునట్లు జారీచేశారు. ఆరాత్రి 11 మొదలు 16 తేది వుదయం 6 గంటలవరకు కర్ఫ్యూకూడా విధించబడింది. అయితే కర్ఫ్యూ విధించినవిషయం 16 తేది రేడియోలో వినేవరకు, పత్రికలలో చూచేవరకు నెల్లూరు పౌరులకు తెలియదు. 144 సెక్షన్ 18 తేదినుండి మరొక వారంరోజులు పొడిగించారు. ఇది అమల్లోవుండేది లేనిది ప్రజలకు తెలియడంలేదు. సినిమాల ప్రదర్శనం జరుగుతున్నది; నాటకపోటీలు నిర్వహింపబడుతున్నవి; హరికథాకాలక్షేపం సాగుతున్నది; సభలు జరుగుతున్నవి; ట్రంకురోడ్డు బాతాఖానీ నిరాటంకంగా కొనసాగుతున్నవి...అంతా మామూలుగానే వున్నది. 144 సెక్షన్ కాగితంమీద మాత్రంవున్నది!

16 తేది వుదయానికి కర్నూలు, చిత్తూరు జిల్లాలనుండి ప్రత్యేకంగా దిగిన సాయుధపోలీస్ దళము, స్థానిక ఎర్రటోపీలదళము ప్రశాంతంగా, మామూలు జీవితాన్ని ప్రారంభించిన పట్టణ వీధులలో గస్తీ తిరుగుతుంటే నవ్వువచ్చింది! అత్యవసర సమయంలో దిక్కులేదు. అంతా అయిపోయిన తర్వాత ఎందుకు?

## అరెస్టులు

15 తేది అల్లర్ల సందర్భంలో ఆరాత్రే అరెస్టులు ప్రారంభమయ్యాయి, 17 తేదివరకు కొనసాగాయి. దాదాపు 200 మందిని పోలిస్ కస్టడీలోకి తీసుకున్నట్లు, అందులో 90 మందిని అరెస్టుజేసి కేసులు రిజిస్టరు చేసినట్లు తెలుస్తున్నది. పెద్దరైల్వే స్టేషన్‌లో దుండగాలకు సంబంధించి కొందరిమీద; సౌత్‌స్టేషన్, సౌత్‌క్యాబిన్ విధ్వంసానికి దహనానికి సంబంధించి కొందరిమీద; సబ్‌ఇన్‌స్పెక్టరు రామమోహనరావుపై జరిగిన దౌర్జన్య ప్రయత్నానికి మరికొందరిమీద; పోస్టాఫీసు ముట్టడికి యింక కొందరిమీద కేసులు రిజిస్టరైనట్లు తెలుస్తున్నది.

అరెస్టయినవారిలో మద్రాసీయులు 22 మంది వున్నట్లు, కొందరు కమ్యూనిస్టుసానుభూతి పరులున్నట్లు తెలుస్తుంది.

—తరువాత 7 వ పేజీలో


ఫిబ్రవరి 25 తేదీ శుభారంభం




మద్రాసులో ఉత్తమ హొటల్

హోటల్ ఆనంద్

67, సర్ ఉస్మాన్‌రోడ్డు, మద్రాసు-17.


(మాంబళం బస్‌స్టాండు ఎదురుగా)

బాత్ అటాచ్డ్ రూములు, వేడినీళ్ల హీటర్లు వగైరా ఆధునిక సౌకర్యయుతమైన ఉత్తమ తరగతి

శాఖాహార, మాంసాహార భోజన వసతి గృహం

మద్రాసుకు వచ్చినప్పుడు మా హోటల్‌లో తప్పక విడిదిచేయండి.

—కె.రెడ్డి వెంకటసుబ్బారెడ్డి - ప్రొప్రయిటరు.



నెల్లూరు సౌత్ స్టేషన్‌కు ఉత్తరంగా రైలుకట్టపైచేరిన గుంపులలో ఒకభాగం. ఈ ప్రాంతంనుండికూడా పోలీస్‌పై ముట్టడిజరిగింది; రైలుకమ్మలుపీకే ప్రయత్నమూ కనపడింది.

( 6వ పేజీ తరువాత)

## ఇద్దరి మరణం

తుపాకి కాల్పుల్లో మాటుగేశం సుబ్బ స్వామి అను పాతికేళ్ల తమిళ మంగలి అప్పటికప్పుడే మరణించాడు. కల్లూరు వారిపాలెంవాసి, బి. నాగేశ్వరరావు అను ఇరవైఏండ్ల బ్రాహ్మణయువకుడు హాస్పిటల్‌లో చేర్చినతర్వాత అరోజే మరణించాడు. వీరిరువురు మొదటికాల్పులకు గురియైనవారు.

## అర్ధరిక్ గుండుదెబ్బలు

గుండుదెబ్బలతో ఆర్గురు; లాఠీదెబ్బలతో ఒకరు పెద్దాస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

గుండుదెబ్బతగిలిన ఆర్గురు—

1. ప్రభాకర్ (వయస్సు 18 ఏండ్లు) 2. పిడెం కృష్ణారెడ్డి (శంకరమ్మ కుమారుడు-18 ఏండ్లు. కృష్ణయ్య అని అంటుంటారు), 3. వేమూరు మాలకొండయ్య (గజలక్ష్మి నగలఅంగడి వుద్యోగి), 4. బి. సి. కృష్ణయ్య (చిన్ని చెంచయ్య అండ్ సన్సులో వుద్యోగి, రేపూరు స్వగ్రామం, వయస్సు 27), 5. పూనం వేణుగోపాల్ (మూలపేట హైస్కూలు విద్యార్థి-16 ఏండ్లు) 6. మజ్జిగ చంద్రశేఖరరెడ్డి (ఆర్. ఎస్. ఆర్. హైస్కూలు విద్యార్థి; శేషమహల్ వుద్యోగి వెంకురెడ్డి కుమారుడు, 18 ఏండ్లు)

లాఠీదెబ్బలకు గురియైనవ్యక్తి: ఎం. దొరైరాజ్ (వకీలాన్‌పేట లాండ్రి).

## పోలీస్ విఫలత

ఎందువల్లనో, 15 తేది విపత్కర పరిస్థితిని ఎదుర్కొనుటకు పోలీస్ తగిన సంసిద్ధతలో లేకపోయింది. బందోబస్తు చాల అసంతృప్తికరంగా వుండినది. అదృష్టవశాత్తు, రైల్వేస్టేషన్‌వద్దతప్ప టవున్‌లో ఎచ్చటా అల్లరిజరగలేదుకాని, లేకుంటే దుండగులను అడ్డుండేదేదాదు. అంత అసంతృప్తికరంగా, తక్కువగా వుండినది పోలీస్ రక్షణఏర్పాట్లు.

ఈ విషమపరిస్థితి పోలీస్ వూహించలేకపోవడం గ్రుడ్డితనమే అవుతుంది. 1952 డిసెంబరు నుండి చూస్తే మూడుసార్లు పోలీస్ కాల్పులు సంభవించాయి. 1952, 1958లో రెండుసార్లు, 1962లో జరిగిన ఆంధ్రరాష్ట్ర, ఆహార, కాలేజివిద్యార్థులు నడిపిన నాలుగు వుద్యమాల్లోకూడా రైళ్లు, రైలుస్టేషన్లు ముట్టడించబడినవి, రైల్వేఆస్తి విపరీతంగా నష్టపరుచబడింది. టవున్ కల్లోలం గావించబడింది. గతానుభవం యింతవున్నా, పోలీస్ ఎందుకు తగిన చర్యలు తీసుకోలేకపోయిందో ఆశ్చర్యం.

## కాంగ్రెస్ నాయకుల అనాసక్తత

ఓట్లకు, వుత్సవాలకు, సభలకు సమావేశాలకు ఎచ్చటచూచినా కనపడే కాంగ్రెస్ నాయకులు అనాడు అంతులేదు. ఇప్పుడేకాదు, అత్యవసర సమయాల్లో ఎప్పుడూ నెల్లూరు కాంగ్రెస్ నాయకత్వం అనాసక్తంగానే వ్యవహరిస్తున్నది. జిల్లాను, టవునును తమ పలుకుబడిలో పెట్టుకొని, అధికారం చెలాయించే పెద్దలు, యిలాంటి అపత్సమయాల్లో నిలబడి, తమ పలుకుబడిని ప్రయోగించి, అందరినిచేర్చి, సంఘ వ్యతిరేకశక్తుల ఆటలు సాగకుండాచేయడం కనీసధర్మం. జిల్లా కాంగ్రెస్ నాయకులు హైదరాబాదుకుపోయి కూర్చున్నారు. పట్టణ శాసన సభ్యుడు పరరాష్ట్రంలో వున్నాడు. జిల్లాలో ఏ మారుమూల వందాయతీవార్డు ఎన్నికైనా ఎచ్చటుండినా పరుగెత్తే వీరు, యింత అరాజకం విజృంభిస్తే రావాలని కూడా అనుకోలేదు. ఇప్పటున్న యితర నాయకులు తమకు ఇందులో బాధ్యతున్నదనిభావించలేదు. పట్టణప్రథమపౌరులుగా, 'సిటీఫాదర్స్'గా వుండినవారు, రేపు అ పదవులను అలంకరించాలనుకునేవారు బయటకురాలేదు. ఇక కాంగ్రెస్ వ్యతిరేకులు, సంఘ వ్యతిరేక శక్తులకు పండుగగాక ఏమౌతుంది?

## కారకులెవరు?

15 తేది అల్లర్లకు కారకులెవరు? హిందీ వ్యతిరేకోద్యమమా?– కాదు. విద్యార్థులా? –కానేకాదు. ఏదైనా రాజకీయపార్టీ దీనికి నాయకత్వంవహించిందా?– అదీ బహిరంగంగా ఏమీకనపడలేదు. మరి పోలీస్‌తో తుపాకులతో యెదురెదురుగానిలచి గంటలకొలది పోరాటంసల్పడానికి ప్రోత్సాహకులెవరు? ధైర్యం యెక్కడిది? అంత యెవరిది?

మద్రాసునుండి డి. ఎం. కె. వాళ్లు కొందరు దిగుమతైనారంటారు. వుండవచ్చు. కమ్యూనిస్టు వామపక్షీయుల అదృశ్య ప్రమేయం వున్నదని పోలీస్ అనుమానం, నమ్మకం. కాని యిందులో లెఫ్టు, రైటు అనే తేడా వుంటుందా అని మాఅనుమానం. టవున్‌లో కమ్యూనిస్టులు తయారుచేసిన బలమైన వర్గాలు కొన్నివున్నవి. ఇలాంటి సందర్భాల్లో వారు విడిగా పాల్గొనడం వరిపాటి. ఈసారికూడా అశక్తులుపూర్తిగా విజృంభించి వుంటాయి. వీరి విజృంభణకు నాయకులు ముందునిలబడవలసిన అవసరం లేదు. నాయకులుచెప్పిన పాఠాలు వారికి కరతలామలకాలు. టవున్‌లో బాధ్యతలేని, సంఘ వ్యతిరేకశక్తులరద్దీ ఎక్కువగానే వుంటున్నది. వీరందరూ తలావొక చెయ్యివేసి వుంటారు. ఎదుర్కొనేవారు లేరుకాబట్టి, వీరి ఆటలు నిరాటంకంగా సాగిపోతుంటాయి.

## కళాశాలల మూత

వి. ఆర్. కాలేజి 24 తేదివరకు మూయబడింది. కావలికళాశాలకూడా నిరవధికంగా మూతబడింది నెల్లూరు టవునులో, జిల్లాలో యితర హైస్కూళ్ళుకూడా 18 తేది వరకు మూసివేయబడినట్లు తెలుస్తున్నది. కొన్ని స్కూళ్ళు ఈరోజునుండి తెరువబడినవి.

కనిగిరితాలూకా వెలిగండ్ల, విటుగుంట, తడ, బుచ్చి, వెంకటగిరి పోస్టాఫీసులపై దాడి జరిగిందట కానీ, నష్టమేమీలేదట. రాపూరు తపాలాబస్సు అటకాయింపబడిందటకాని, పోలీస్ ప్రమేయంతో గొడవ లేకుండాపోయిందట. —మా. ప్ర. వి.

**ఆదవాని డి॥ ము॥ కోర్టులో**

O. S. E. P. 230 of 63

O. S. No. 84 of 59

తి. నరసారెడ్డి —డిక్రీహోల్డరు.

మాదిగ పెద్దమల్లప్ప వగైరాలు —జె.డి.

పై నెంబరులో వాదికి రావలసిన డిక్రీ మొత్తము రాబట్టుకొనుటకై షెడ్యూలు దాఖలా ఆస్తులు పైకోర్టువారి యెదుట 26-2-65 తేది వుదయం 11 గంటలకు బహిరంగముగా వేలంవేయుదురు.

షెడ్యూలు:- కర్నూలు ఆలూరు తా॥ పెద్ద గోనహాళ గ్రామంలోని ఆస్తులు:- (1) సర్వే నె 357బి కుయ 11-08 ట్లు తరం రూ. 13-5-0 లు.

—కె. తిరుమలరెడ్డి, వాది అడ్వకేటు.

★ మధురమైన మాంసాహారానికి మారుపేరు 'మంజు' అని మీరంతా అంటుంటే మాకు వేరే ఆనందం ఏముంటుంది చెప్పండి?

★ ప్రారంభించి సంవత్సరమైందోలేదో నెల్లూర్లో మంచి అధునాతన మాంసాహార హొటల్‌గా 'మంజు' రూపొందిందంటే కారణం మీ ఆదరణేనని మాకు తెలుసు.

'మంజు' పట్ల మీరుచూపే ఆదరాభిమానాలు కలకాలం నిలచేటట్లు నిత్యనూతనమైన రుచులతో, క్రొత్త క్రొత్త తీరులతో తీర్చిదిద్దాలనే మా అభిలాషకు ప్రతిరూపంగా

# హొటల్ మంజు

ట్రంక్‌రోడ్డు సెంటరు

(శాఖాహార, మాంసాహార విభాగములు)

# 'మంజు అప్సర'

ప్రారంభిస్తున్నాము.

21తేది ఆదివారం ఉదయం 10-29గం.కు శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు యీ "మంజు అప్సర" ను ప్రారంభిస్తారు. మీ అభిమానం యధారీతి వుంటుందని ఆశిస్తున్నాం.

— ఇట్లు —

కె. రామచంద్రారెడ్డి & సన్సు

ఫోను నెం. 522.

## బాడుగకు

నెల్లూరు చిన్నబజారులో నె 343 రు గలమిద్దెకొట్టు బాడుగకు యివ్వబడును.

మరియు శ్రేష్టమైన టేకు కలపతో తయారుకాబడిన ఎత్తు 7 అడుగులు వెడల్పు 6½ అడుగులుగల కొట్టుకుగాని, యింట్లకుగాని వుపయోగపడు తలుపులు ద్వారబంధములు అమ్మబడును.

ఇట్లు:-

**సయ్యద్ కరీముల్లా సాహెబ్,**

డోరు నె 347 రు, గరికెపేట (పక్కన)

చిన్నబజారు, నెల్లూరు.

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

Sos. No. 661 of 64

మెరకర్ల రమణారెడ్డి —వాది.

1. పర్చేపల్లి వెంకటేశు 2. బల్లి నరసయ్య —ప్రతివాదులు.

1 & 2 ప్రతివాదులకు తెలుపడమేమనగా:- దా వా ప్రో నో టు ప్రకారం రూ. 139-10 న. పైలు మీవద్ద రాబట్టుకొనుటకు మీమీద డిక్రీ ప్యాసుచేయమని కోరుచు వాది తరఫున దావాచేసినందులకు దావానోటీసుల నిమిత్తం 27-2-65 తేదికి వాయిదావేసినారు. మీకు ఆక్షేపణలువున్న యెడల పైతేదిన పుదయం 10 గంటలకు మీరు పైకోర్టులో హాజరయి తెలుపుకొనవలయును.

—కె. కోదండరామయ్య, అడ్వకేటు.

---

## నెల్లూరు జిల్లా కోర్టులో

O. P. No. 6 of 1965.

చెతుర్వేదుల వెంకటకృష్ణనరసింహమూర్తి (మైనరైనందున) Testamentary గార్డియన్ చెతుర్వేదుల సత్యగోపాలకృష్ణమూర్తి ... —పిటిషనరు.

లేటు చెతుర్వేదుల రామచంద్రయ్యగారికు గవర్నమెంటు సెక్యూరిటీలు వగైరాలకు వారసు సర్టిఫికేటు ఇప్పించమని పిటిషనరు పిటిషను దాఖలుచేసుకొనియున్నారు. సదరు పిటిషను 3-3-1965 తేదికి వాయిదా వేయబడియున్నది. యెవరికైనను ఆక్షేపణ వున్నయెడల ఆ రోజు పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షములో తీర్మానించబడును.

—పి. ఆదినారాయణమూర్తి, ప్లీడరు.

---

## నెల్లూరుజిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు ఐ. పి. 4 ఆఫ్ 63

కూరపాటి వెంకటేశ్వర్లు తండ్రి శ్రీరాములు, కావలి —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు అయా క్రెడిటర్లు తమబాకీ రుజావు పత్రములను యీ ఆఫీసులో 1-3-65 తేది పగలు 2 గంటలులోగా దాఖలుచేసుకోవలెను. లేనియెడల వారిల బాకీలకు దామాషా వంటి యివ్వబడదు.

—బి. విశ్వనాథం, ఆ॥ రిసీవరు.

---

## నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. 13 ఆఫ్ 63

బువ్వచ్చి వెంకటరమణయ్య తండ్రి రామయ్య - వరకవిపూడి మజరా మిట్టపాళెం, నెల్లూరు తా॥ —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటుకు హక్కు అనుభవముగల నెల్లూరు తా॥ వయినాపురం మరియు వరకవిపూడి గ్రామముల లోని స్థిరాస్తి భూములను పై ఆఫీసులో 2-3-65 తేది పగలు 2 గంటలకు బహిరంగ యీలము వేయబడును. స్థిరాస్తి షెడ్యూల్లు, యీలం షరతులు యీ ఆఫీసులో చూడుకోనవచ్చును.

—బి. విశ్వనాథం, ఆ॥ రిసీవరు

---

# శివారెడ్డి పద్యాలు

### హిందీ వ్యతిరేకోద్యమం

హిందీ మాకువళ్ళ, ఇంగ్లీషు పరభాష
అవసరించ మాకు అలవిగాదు
సంస్కృతమ్ము, నులిసాధ్యమ్ము దక్షిది
అరవభాష మాకు అచ్చుబాటు.

అల్లరిమూకలుజేసిన
గల్లంతిది లేనిపోనిగలబా బళ్లో
పిల్లలు యింతటి మాతుక
మెల్లాజేస్తారు కాలికి పిళ్లోవుంది.

పెంకి తమిళనాడు అంటురార్పణజేసి
వంపుగొట్టి బాగ పైకివదిలె
అదునుజూచుకోని అజ్యమ్ముపోశాడు
మనలొ కొంతమంది మధ్యమధ్య.

అరవ తేవుమారి అదారి రాజాజి
బల్లగుద్ది హిందిభాషకొరకు
పెనుగులాడి తొల్త ప్లేటుమార్చేశాడు
ఎంతపెద్దమనిషి యింతలోనె.

మంత్రులంతటోళ్ళె మౌనమ్ము వహియిస్తె,
ప్రతిది నూస్తు వింటు పత్రికోళ్లు
సిల్లనములుతుంటె, నీకెందుకొచ్చింది
తండ్రి పూరుకోర తప్పుకోర.

మంచివట్లా కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం
ఇచ్చి రాజినామ ఇల్లుచేరె
పిర్‌మెయిల్లో, పెద్దలేతప్పుచేసినా
పరవాలేదు అదొక ఫాల్టుగాదు.

### జవహరు జ్యోతి

రామరాముయింక రాబోయ్యేకాలంలో
వల్లెపల్లె రాతిగుళ్లుగట్టి
పూలుపెట్టినీకు పూజగావిస్తారు
ముందుయుగము ప్రజలు మొక్కుతారు.

పెరిగినాము నీదు పరిపాలనమ్ముక్రింద
గాంధిగార్ని చూడగల్గినాము
మా తరంలొ దేశస్వాతంత్ర్యమొచ్చింది
ఇంతకంటెభాగ్యమేటెబల్ల.

ఇంపుమీంచు పక్కపీడాదిగావచ్చె
కన్నుమూసి నీవు కాలమయ్యె
యైప యింతవరకు కానేల భానోద
యమ్ము మాలోమాకు కుమ్ములమ్ము.

యూతుకాంగిరేసు ప్రాతినిధ్యముక్రింద
సంజీవరెడ్డి కవుల సత్కరించె
ఆదరించెదాలు ఆడెమాకువదివేలు
క్రొత్తపాతనందు కొంతమేలు.

### ఇనమడుగు సాయిబాబా

మాపటేళ శాస్త్ర దీపాల పిచ్చయ్య
పెత్తనంలో దాల పెద్దనేళర
భక్తులెంతమందొ బాబానుగురించి
చెప్పినారు నాకు చెవిలోమార్గ.

రామచంద్రుడౌను రాళ్లరప్పలుగూడ
దేవుడౌను మట్టిదిబ్బయేని
మనిషి మారిపోతె మనసు నిర్మలమైతె
మాయ తొలిగిపోతె మాయమైతె.

### క్రైమేండ్ రాజశేఖరరెడ్డి

రానెవచ్చినాడు రాజశేఖరరెడ్డి
సమయమునకు మంది సాకుదొరికె
మందుటగ్గిలోన మరికాస్త పెట్రోలు
కొట్టికొచ్చిపాయిర కొంపదియర.

— —

---

## లోకసంచారి

(3 వ పేజీ కొరవ)

అటువంటి అనుకూలమైన పరిస్థితి అమెరికాకు ఏర్పడలేదు. అందువలన, అమెరికా మిలిటరీ ఈవలబడితే, ద. వీట్‌నాంలో అల్లకల్లోలం ఇంకింత ఎక్కువవుతుందిగాని తగ్గదు.

అందువలన, అమెరికాలో 'ప్రజాస్వామిక చర్యకై కృషి' చేసే సంస్థ సూచించినట్లుగా, రష్యా - అమెరికా - చైనాలు గ్యారంటీచేసిన ఏక వీట్‌నాం రాజ్యాన్ని, తటస్థమైనదానిని, ఏర్పాటు చేయించడం మంచిది. ఇందుకై ఫ్రాన్సు సూచించినట్లు, ఇండోచైనా ప్రాంతానికిపూర్వం నియామకమైన జినీవాసభ లేక మన సామ్యశ్రీ సూచించినట్లు జినీవా సభవంటి మరొకసభ పరిష్కారమార్గానికి సోపానాలు కాగలవు. అనేకరాజ్యాలు జినీవాలోకూడి ఆ సంధి ఒప్పందపు సభను ఏర్పాటు చేసుకున్నారు గనక దానికి జినీవాసభ అనిపేరు వచ్చింది.

అగ్రరాజ్యాల మధ్య మైత్రిలేనందున, జినీవాసభ లావోస్‌లో, కంబోడియాలో పేచీలన్నిటినీ పరిష్కరించలేకపోయింది. అసలా పాత ఇండోచైనా రాజ్యాలన్నీకలిసి ఒకపెద్ద ఆగ్నేయాసియా రాజ్యంగామార్పు గావచ్చును. కాని, దీనికి వ్యవధి అవసరం.

చైనాబూతాన్ని కంట్రోల్ చేయకపోతే ఈ ప్రాంతాన సమస్యలు తప్పవు. అమెరికా-రష్యాల మైత్రి కొనసాగితేగాని ఈ పరిణామం సాధ్యంగాదు.

రష్యా-అమెరికాలమైత్రి తమకు, అందరికీ అవసరం ఈనాడు. మునుపటిరోజుల్లో ఇట్టిసంబంధం అదర్శంక్రింద పరిగణించబడేది, ఇప్పుడది అత్యవసరం.

తటస్థరాజ్యాల ఒత్తిడితో సమానంగా ఈ మైత్రికూడా ప్రపంచశాంతికి అవసరం. అనేకపర్యాయములు మేమీ విషయాన్ని సూచించిన సంగతి పాఠకులెరుగుదురు. కీ. శే. నెహ్రూ అందుకనే, అగ్రరాజ్యాల రెంటికీగల వైరుధ్యాన్ని తగ్గించేప్రయత్నం చేసినాడు.

. . .

**హిందూ** మహాసముద్రంలో అమెరికా నౌకాదళాలు అణుశక్తిగల ఆయుధాలతోసహా అనేకప్రాంతాలలో స్థావరంగా వుంటూ, సంచారంచేస్తున్నట్లు వినికి డి. కీ. శే. నెహ్రూ వీటినితెలిసే రానిచ్చాడు. ఆతర్వాత అలీనసాంప్రదాయ లాంఛనం నిమిత్తం, రాస్తఆక్షేపణ తెల్పినా, అదొక లెక్కలోకి రాలేదు.

సింహళం అవల డిజేగార్సియా, ఇండియా అవల మాల్దివె, మడగాస్కర్‌అవల బడబారాదేవులు ఈ ఉద్యమానికి ఉపకరిస్తున్నవి. ఇంకాకొన్ని కొత్తఆశ్రయాలకోసం ఈ హిందూమహాసముద్ర ప్రాంతంలోనే అమెరికన్లు-అంగ్లేయులుకలిసివెతుకుతున్నారు.

అమెరికన్లు మునుపటి ఆశయాల సంఖ్యను తగ్గించారు. కొలదిదేవులలో తమ బలాన్ని కేంద్రీకరిస్తున్నారు. సముద్రం అంతర్జాతీయంగనక ఎవ్వరూ అక్షేపించే వీల్లేదనికూడా వారంటున్నారు.

ఏమైనప్పటికీ ఎర్రచైనా దుష్టశక్తిగా పరిణమించిందిగనక ముందుగా జాగ్రత్తపడడం అవసరమైనది.

— —

---

## వారం వారం

(3 వ పేజీ కొరవ)

సుబ్రహ్మణ్యానికి ఇట్టిసూత్రం దొరకలేదా? హోమీలను భ్రదపరచిన ప్రఖ్యాని శాస్త్రి ప్రసంగం సంతృప్తి కలిగించలేదా?

ఇప్పుడాకస్మికంగా, రాజ్యాంగంలోని ఆ హామీలు పేపరెనని తాను పట్టుబట్టి, అది సాగలేదనే నెపంతో, సెజావాడ్డారిగా బయటపడిపోవడం సుబ్రహ్మణ్యానికి న్యాయమా? ఆయనను వెంబడించివెళ్లడం అలగేశన్ చేయవలసిన పనియేనా?

బ్రూటస్ తనమీదకు దూకినపుడు సీజర్ ఏమనెనో జ్ఞప్తికి వస్తున్నది: "నీవు కూడానా, బ్రూట్...! ఐతే ఇక పోవోయ్, సీజర్, పో!" శాస్త్రి ఇట్లనుకోవచ్చునేమోగాని- సుబ్రహ్మణ్యం యేమనగలడు?

"నాకు సీజర్‌మీద ప్రేమ తక్కువై కాదు- దేశం (రోమ్) మీద ప్రేమ ఎక్కువైనది" అని బ్రూటస్ తనచర్యను సమర్థించుకున్నాడు. సుబ్రహ్మణ్యానికి ప్రభుత్వముమీద, కాంగ్రెస్‌సంస్థమీద ప్రేమ తక్కువకాలేదుగదా, మరి దేనిమీద ప్రేమ ఎక్కువైనది? భాషావిషయంలో కాంగ్రెస్ నీతిపై ప్రేమ తక్కువకాలేదుగదా, మరి దేనిమీద ప్రేమ యెక్కువైనది?

బ్రూటస్‌చర్యను, వైరి మార్క్ ఆంటోనీ అతి - అతి - అతి నిర్దయతో వేసిన కాటు (the most unkindest cut) గా చిత్రించినాడు. సుబ్రహ్మణ్యంచర్యను, ఆత్మబంధువులైనా, అన్యథా వర్ణింపజాలరు!

అమిత వివేకి, సమర్థుడు, దేశహితైషి, కార్యకుశలుడు అని పేరెన్నికగన్న ఆహారమంత్రికిస్థితికలగడం అత్యంతశోచనీయం. మన రాజకీయాలలోని వైచిత్ర్యానికి యిది ఒక ఉల్లేఖన కాబోలు!

. . .

**హిందీ** విషయమై తప్పించుకతిరిగే ధన్యులకూటమి పెరిగిపోతున్నది. నిష్కర్షగా నిజం చెప్పగలవారిసంఖ్య బాలా తగ్గింది. రెండవశ్రేణికిజెందినవాడు మన అనహాయ శూరాగ్రేసరుడు డాక్టర్ రామమనోహరలోహియా.

ఈ ప్రాజ్ఞుని కథనంవినండి: "రెండు సభలు జరపండి. ప్రభుత్వపక్షానికి సంబంధించినదొకటి. పార్లమెంటులోని పక్షాలన్నింటిసభ రెండవది. అధికారభాషానిర్ణయాన్ని ఈరెండూకలిసి చేయవలెను. ఈ సభలలో చర్చలకు ప్రాతిపదికలుగా ఈ అంశములుండవలెను: 1) ప్రభుత్వంలోగానీ, ప్రజాహితకార్యరంగంలోగాని ఇక మీద ఇంగ్లీషును వాడరాదు. 2) హిందీ అధికారభాష కావడమనేవిషయాన్ని తాత్కాలికంగా అపుజేయవలెను లేదా అనలే ఆపివేయవలెను. 3) ఇంగ్లీషుకు బదులుగా ఏభాషను జాతీయంగా స్వీకరింతామని, అప్పుడందరు కలిసి ఆలోచించవలెను." ఇందావినండి: "ప్రస్తుతం ప్రభుత్వం ఇంగ్లీషునువుంచి హిందీని స్థాపనజేయవలెనని ప్రయత్నిస్తున్నది. ఈ రెండుతలకాయలరాకాసిని వెంటనే సంహరించవలెను." -పి. టి. ఐ. వార్త న్యూఢిల్లీ ఫిబ్రవరి 7.

అంటే?

అంటేనా? జాతీయభాష దేశీయమైనది కావలెనా లేదా అనేది ప్రథమంగా పరిష్కారమైపోతే, ఆతర్వాత ఏభాషను జాతీయంగా అంగీకరించి వృద్ధిజేసుకోవడమాఅనేది సులభంగా తేలిపోతుంది. అందరంకలిసి తమిళం జాతీయభాష కావలెననుకున్నా తనకు సంతోషమేనని లోహియా అనేకసార్లు పల్కివున్నాడు.

ఐతే, హిందీని జాతీయభాషగా అంగీకరించడానికీ, తక్షణం ఇంగ్లీషుపోవాలని ఆయన అనడానికీగల కారణాలను వివరిస్తూ ఆయన చక్కని సుదీర్ఘమైనవ్యాసం వ్రాసిపెట్టినాడు. పూర్తిపాఠాన్ని చదవదలచినవారు ఆయనకు శేరాఫ్ పార్లమెంట్‌వ్రాసి దానిని తెప్పించుకోవచ్చును. దాని సారాంశాన్నిమాత్రం దిగువను ఇస్తున్నాము:

"హిందీ ప్రపంచంలోగల భాషలన్నింటిలో వుత్తమమైనది. దాని పదజాలాన్ని సమ్మరపంచరీతిగినట్లు త్రిప్పకుంటేసరిపోతుంది. దాని పదములకూర్పు, జావసంపద కావలసినంతవున్నది. ఐనప్పటికీ, ఇంగ్లీషుకంటె తక్కువస్థానంలో దీనిని వుంచి, ఎదగనంటే ఎదగలేదు. వాడిన కొలదీ భాష శక్తిగడుతుంది. హిందీవృద్ధికి వచ్చినతర్వాత దానిని సంపూర్ణంగా జాతీయభాషచేదాం అనడంలో అర్థంలేదు. పైకి, అవాక్యం సమంజసంగా కన్పిస్తుంది, అంతే. కాని, పూర్తిగా వాడుకలోకిరాని భాష వృద్ధికిరాలేదు. నిఘంటువుల కర్తలు, అనువాదపదములను కూర్చేవారు కేవలం తమ పదములపట్టికలతో భాషను వృద్ధిజేయలేరు. అన్నిరంగాలలో భాష ప్రవేశిస్తే, అప్పుడీమార్పులు, అనువాదాలు వుపయోగపడగలవు. స్వయంవరం జరిగిన తర్వాత వరుడెవరనిఅడగడం బుద్ధిహీనత, స్వయంవరంజరిగింది. రెండవస్వయంవరం కావాలంటారా?!"

ఇప్పటియనే, మద్రాస్‌లో కొందరిచే కల్పించబడిన విపరీతపరిస్థితిలో, రెండవస్వయంవరానికి అంగీకరిస్తున్నాడు. మూడవ స్వయంవరం జరగనివ్వడు- తాను శక్తివంతుడైతే.

అనేకవిషయాలలో డాక్టర్ లోహియా అభిప్రాయాలు మాకు రుచించవని చదువరులెరుగుదురు. కాని, ఈవిషయంలో అయనచెప్పిన ఒక్కముక్క చక్కనిదని మాభావం. వాడుకలోకి భాషను సంపూర్ణంగా ప్రవేశపెట్టక, వృద్ధికివచ్చినతర్వాత దానిని గ్రహించెదమనడం శుద్ధఅవివేకం- తప్పించుకతిరిగే ధన్యులకిది ముదావహం అని లోహియా పల్కినపల్కు అక్షరాలా నిజమని మా అభిప్రాయం.

. . .

**జికీర్** హుసేన్! నీవయ్యా అసల్మూర్తివి! నీచర్యవలన మా వైభవ విరోధికి మరొక విజయం ప్రాప్తించింది. అశోకునిద్వారా ఈయనకు ప్రాప్తించిన విజయం సంగతి పాఠకులెరుగుదురు.

కథ వినండి. ఫిబ్రవరి 8న అనేకమంది మిత్రులు ఉపరాష్ట్రపతి యింటికి విచ్చేశారు. వారెందుకు వచ్చేది ముందుగా కనిపెట్టి, ఉదయమే రాజధాని వెలుపలి రోటక్ గ్రామానికి వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చాడు. మిత్రులకు ఈ లేఖమాత్రం అందినది: 'ఫిబ్రవరి 8న నా పుట్టినరోజని ఎట్లో తెలిసింది. నేను ఎప్పుడూ ఆరోజున ఏమీ పండుగచేయను. ఏమున్నది చేయడానికందులో? కాని మిత్రులవాంఛ వేరుగా వున్నది. ఈ అలవాటును తప్పించడానికి నేను పూరవతలికి పోతున్నాను. పుట్టినరోజు పండుగలకంటె ఇంకా చేయవలసిన పనులెన్నో ముఖ్యమైనవి వున్నవి.'-

---

## పంచాంగం

### పంచగ్రహకూటము

మార్చి 2, 3, 4 తేదులలో కుంభరాశి యందు రవి, చంద్ర, బుధ, శుక్ర, శనులు కూటము.

### మహాశివరాత్రి

మార్చి 1 తేది మహాశివరాత్రి.

### ఫిబ్రవరి తిథులు

| | | | |
|---|---|---|---|
| 20 శని | పంచమి | రా. | 12-08 గం.వ |
| 21 ఆది | షష్ఠి | రా. | 12-22 గం.వ |
| 22 సోమ | సప్తమి | రా. | 1-03 గం.వ |
| 23 మంగళ | అష్టమి | రా. | 2-20 గం.వ |
| 24 బుధ | నవమి | రా. | 3-55 గం.వ |
| 25 గురు | దశమి | తె. | 5-41 గం.వ |
| 26 శుక్ర | ఏకాదశి పూర్తి. | | |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# చిత్రసమీక్ష

## ఉయ్యాల - జంపాల

ఈ చిత్రం పేరు సార్థకం చేయించేందుకా అన్నట్లు యీ సినిమాలో హీరోయిన్ అయిన కృష్ణకుమారి ఉయ్యాలెక్కి గాలిలో వూగులాడుతుంది నాలుగైదుసార్లుగా నాలుగైదు షాట్లల్లో. జంపాల దర్శకుడైతే ఉయ్యాలాగుతుంటే కృష్ణకుమారమ్మ పైట గియిటా, పావడా గీవడా రెప రెపలాడించేవాడు. కాని యీ సినిమా దర్శకుడైన తిలక్ గారు మర్చిపోయినట్లున్నారు, కృష్ణకుమారిచేత అవని చేయించకుండా సాదాగానే వుయ్యాలాగించేశాడు.

ఈ చిత్రంలో మూడు జంటలున్నాయి. కృష్ణకుమారి – జగ్గయ్య; ప్రభాకరరెడ్డి–వానంతి; చలం–మీనాకుమారి. మధ్య మధ్య వొక జంటనుచూసి వొకజంటను కన్ను చెదరింపచేసినా అఖర్లో అమలాపురం

### బం. గో. రె.

వెంకాయచెట్టుక్రింద యీ మూడు జంటలను కలిపి దంపతులుగాచేసేసి వాళ్లవెనుక వుండే తల్లిదండ్రాదులు-రమణారెడ్డి, సూర్యకాంతం, గుమ్మడి, కుటుంబరావుల బలగాన్నికూడా కలిపి వొక గ్రూపు ఫోటో తీయడంతో చిత్రం శుభం పలుకుతుంది.

ఈ చిత్రంలో చాలవరకు ఔట్‌డోరు షూటింగ్‌గనుక జంటలు ప్రేమించుకొనేందుకు బాగా అనువుగా వుంటుందని వేరే చెప్పాల్నా? ఎక్కడుంటే అక్కడే చెట్లమ్మట, కాలవగట్లమ్మట, తోటల్లో, పొలాల్లో, గడ్డిమోపులమీద ద్యూయెట్లు చేసుకొంటూ, పాటలు పాడుకుంటూ, ద్వంద్వార్థాల మాటలు మాట్లాడుకొంటూ, యుగళగీతాలు పాడుకొంటూ, ఆడుకొంటూ, 'రా' ఆటలు ఆడుకొంటూ వళ్లు విరుచుకొంటూ హాయిగా చెట్టాపట్టాలువట్టుకొని జంకూగొంకూ వదలుకొని ప్రేమించేసుకొంటారు.

ఈ సినిమాలో ప్రభాకరరెడ్డి వానంతి మెళ్లో తాళిగట్టి కొంతకాలం కాపురంచేసి వదిలేసింతర్వాత ఆమె యేదిక్కూ మొక్కూ లేకుండానుదుటబొట్టు పెట్టుకొని, పట్టుచీర, రవిక తొడుక్కొని మొఖమంతా పౌడరు కోటింగ్‌వేసుకొని,బాగాటిప్‌టాప్‌గా టాయిలెట్ అయి,యెక్కడంటేఅక్కడ 'హా నాథా' అంటూ తిరుగాడుతూ విసిగివేసారి గోదావరిలో దూకేస్తుంది. ఇంకోమూల అదే గోదావరిలో అదేసమయంలో బోటుమీద షికార్లు కొడుతుంటే యిదిచూసి అమాంతందూకేసి యీదులాడుకొంటూపోయిఆమె నడుంపట్టుకొని బోటులోపడేస్తాడు. ఇంత పెద్దగోదావరిలో పడిపోయినా వానంతి ముఖంమీద బొట్టుచెరగదు, కోకతడవదు, జుట్టురేగదు, జగ్గయ్య దుస్తులమడతలు నలగవు. డైరెక్టరుగారి ప్రతిభకు యింతకంటే వేరే తార్కాణ మింకేల చెప్పండి?

ప్రేక్షకులం యేమనుకొంటేయేంగాక, అధమపక్షం వొక్కసారైనా చదివినట్టు

—తరువ 10-వ పేజీలో

నెల్లూరు సన్మాన వేదికపైన వివాదం

# సినిమా కళేకాదట - పుక్తు వ్యాపారమట!

## ఆదుర్తి ఆవేశపూరిత వాదం

సర్వసాధారణంగా సన్మాన సభల్లో ప్రథమస్థానం, ప్రధానస్థానం ఆక్రమించేది కేవలం పొగడ్తలే. వాటిల్లో వినబడేవీ,కనబడేవీ సహజమైన గిటారులకావు, అతిశయోక్తుల నిగనిగలు. అంతా "హీరో వర్షిపింగ్" మాదిరి జరిగిపోతుంటాయి. కాని గతవారం నెల్లూరు టౌనుహాల్లో లలితకళా నిలయం–విశ్వోదయ నాటక కళాపరిషత్తు వారు జరిపిన నాటకపోటీల్లో శ్రీ ఆదుర్తి సుబ్బారావుకు యేర్పాటుచేసిన సన్మాన సభ యిందుకకాన్త భిన్నంగా జరిగిందనే చెప్పాలి. శ్రీ ఆదుర్తికి సన్మానపత్రం సమర్పించినతర్వాత శ్రీ బండి గోపాలరెడ్డిని మాట్లాడమన్నారు. ఆయన మెత్తగా, తల మొత్తినట్లుగా, నిష్కర్షగా నాలుగుమాటలు మాట్లాడాడు. తెలుగుచిత్రాలస్థాయి తగ్గిపోతూవుందన్న బాధకొద్దీ మాట్లాడాడు. సినిమారంగాన్ని కేవలం వ్యాపారసరళిలోనేవుపయోగించుకోవద్దనీ, యీస్వతంత్ర భారతంలో వ్యాపారానికీ, ధనార్జనకూ యెన్నో మార్గాలున్నాయికదా, వాటిల్లో యేదైనా యెన్నుకోకుండా కేవలం ఆవొక్క దృష్టితో యీ కళారంగాన్ని దురాక్రమణ చేయడమెందుకని అన్నారు.

ఆదుర్తి గారి 'సుమంగళి'కి-అదేపేరుతో రెండున్నర దశాబ్దాలక్రితంవచ్చిన సుమంగళికి పోల్చిచూస్తే – సినిమారంగంలో చిత్తశుద్ధిగాని, కళాదృష్టిగానీ మచ్చుకైనా కానరావడంలేదని మామూలు ప్రేక్షకుడు కూడా భావిస్తాడనీ, యెందుకని యీ విలువలు అదృశ్యమైపోతున్నాయో, కాస్తయినా కళాదృష్టితో, చిత్తశుద్ధితో చిత్రాలు నిర్మించేందుకు దర్శకుడుగా శ్రీ ఆదుర్తి సంటాయిషీకాదుగానీ ఆయన యెదుర్కొనే సాధకబాధకాలేమిటో చెప్తే బాగుంటుందని శ్రీ గోపాలరెడ్డి కోరారు.

ఈప్రశ్న యెంత మృదువుగావున్నా సన్మానితునికి చురుకు కలిగిస్తుంది. కాని చురుకనడం యేం బాగుంటుంది? చిరునవ్వుతో మార్దవంగా బదులుచెప్పడం గౌరవంకాకుండా పోతుందా? కాని ఆదుర్తిగారు రెచ్చిపోయారు. ఉద్రేకంతో వూగిపోయ్యారు. ఆవేశంతో పెద్దగా రెచ్చిపోయారు.

ఆదుర్తిగారు మాట్లాడుతూ సినిమా వొక కళకాదన్నారు. కళకానేకాదన్నారు. సినిమా కళ అని తానెన్నడూ చెప్పలేదన్నారు. సినిమా వ్యాపారమన్నారు. పుక్తువ్యాపారమన్నారు. కాబట్టి తానుతీసిన సినిమా కళాత్మకంగాలేదని వాపోవడం అవివేకమన్నారు. కళకాని సినిమాలో కళను ఆశించి కళలేదని నిరాశచెందడం శుద్ధవెర్రి అన్నారు. ఎక్కడినుంచోవచ్చి, ఎక్కడెక్కడినుంచోతెచ్చి తేనెటీగలు తేనె తొట్టిపెట్టడం వొకకళ. ఆ తేనెను సీసాల్లో తీసి అమ్ముకోవడం వ్యాపారమన్నారు. అట్లనే కళాకారులందర్నీ వొకచోట గుమికూర్చి సినిమాతీయడం వొక వ్యాపారమన్నారు. ఆదుర్తిగారు రొటుతూరావ్వుతూ చెప్పిన మాటలివి.

### శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు


ఆదుర్తిగారూ! మీవుపన్యాస విన్యాస ధోరణిచూస్తూవుంటే సినిమారంగానికంతా మీరే నియంతలైనట్లుగావుంది. మీరు వొక అరడజను చిత్రాలను తీసివుండొచ్చు. మీ అదృష్టంకొద్దీ కొన్ని శతదినోత్సవాలు జరిపించుకొని వుండొచ్చు. అంతమాత్రంతోనే సినిమా కళకాదని అనేయడమే? సినిమా కళకానప్పుడు, సినిమాదర్శకులైన మీరు కూడాకళాకారులుకాదుగదా!అలాంటప్పుడు మీరొక గొప్పకళాకారులని, మీచిత్రాలు కళాత్మకమైనవనే సన్మానపొగడ్తలఅంతరార్థం? విశ్వోదయ నాటకకళాపరిషత్తువారి సన్మానపత్రంలో, మీరొక ప్రతిభాసమన్విత కళోపాసకులని, కళాతపస్వియని, కళాయజ్ఞంలో నిమగ్నులైన మీకు కళాభారతి హారతులెత్తుతుందని మిమ్ములను స్తుతిస్తూ అచ్చుగుద్ది వుందికదా! ఈసన్మానపత్రంవిన్న గోపాలరెడ్డి విస్తుపోయి, అతనేకాదు, యెవరైనాఅంతే, యింతగొప్ప కళాకారుడికి కళాత్మకమైనచిత్రాలు నిర్మించడంలో యెదుర్కొంటూవున్న సాధకబాధకాలేమిటో తెలుసుకొనేందుకు మిమ్ములను ప్రశ్నించాడు. ఇదితప్పా? మీరు రెచ్చిపోయి జవాబుచెప్పడం సబబా? అసలు ఆ సన్మానపత్రం చదివేటప్పుడు, మీరు కళాకారులుకాదని, ఆ నేరాన్ని తమనెత్తిన అనవసరంగారుద్దవద్దని ఆపత్రపఠనం అవకుండా యెందుకని కూర్చొన్నారు?

అజంతా, ఎల్లోరాలలో యీనాటికీ నిలిచివున్న శిథిలశిల్పాలు,అవేకళలన్నారు మీరు. అలా శాశ్వతంగా నిలిచిపోయిన చలనచిత్రమే కళాత్మకమైనదన్నావు. అలాంటి చిత్రాన్ని నిర్మించిన దర్శకులెవరైనా వున్నారా అన్నావు. మ్యూజియంలలో శిల్పాలను భద్రపర్చినట్లు అలాంటి చిత్రాలను భద్రపర్చాలిగదా? మరి అలా భద్రపర్చిన చిత్రాలేవీలేవు కాబట్టి సినిమాకళ కాదన్నావు. సినిమా కళకాదుకాబట్టే ప్రభుత్వం 'ఎంటర్‌టైన్‌మెంటుటాక్సు' వేస్తున్నదన్నావు! పోనీ కళాఖండాలైన చిత్రాలు మన యిన్నేళ్ల చరిత్రలో లేనేలేవందారా? అజంతా, ఎల్లోరాలలోవున్న కళా పరిపూర్ణతలు కలిగిన చిత్రాలు మనకు పూర్వం రానేరాలేదంటారా? ఓపికవుంటే తెలుగు సినిమా చరిత్రను వొకసారి తిరగేయండి. మీరుచెప్పిన "ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సు"ను గతంలో ప్రభుత్వం మినహాయించిన విషయం మీకుతెలియదా? అన్ని కళల సమ్మేళనమైన సినిమా కళకాదని, ధనార్జనే, వ్యాపారతత్వమే ప్రధానంగా వుంచుకొని అనవ్య సన్నివేశాలతో, వాస్తవానికి, సంస్కారానికి దూరంగా

—తరువ 10 వ పేజీలో



హైదరాబాదు మూవీస్‌వారి 'శిలు బొమ్మలు' చిత్రంలో చంద్రశేఖర్, జగ్గయ్య.



**మస్తానయ్య బాలిరెడ్డిపాళెం**

ప్ర: పేరుపలికిమాడ పవిత్రంగాను, డబ్బు లిచ్చిచూడ దండుగగాను వున్నాయి ఈనాటిసినిమాలు. మీరేమంటారు?

జ: అంతేనయ్యా అంతే!

**శివయ్య తోటపల్లిగూడూరు**

ప్ర: రమణారెడ్డి నారదుడుగా నటించిన చిత్రమేది?

జ: 'పార్వతీకల్యాణం'.

**టి. శివరామప్రసాద్ నెల్లూరు**

ప్ర: 'సుమంగళి'లో శారద విషంపుచ్చుకున్నట్లుచూపలేదే! మరి ఆమె ముఖకవళికలనుబట్టి గ్రహించవలెనా?

జ: అంతకుముందు ఒక 'సజషన్‌షాట్' వుంది. గుర్తుకుతెచ్చుకోండి.

**వి. మాధవరావు నెల్లూరు**

ప్ర: 'సుమంగళి'లో లెక్చరర్ విద్యార్థినిని ప్రేమించడం తప్పుగాదా?

జ: ప్రేమించుటలో తప్పేముంది!

**శ్రీనివాసులు హస్తరాపేరి**

ప్ర: హిందీలోకంటే, ఇంగ్లీషు చిత్రాలలో నటీనటులకు ఎక్కువగ డబ్బివ్వడానికి కారణం?

జ: ఇంగ్లీషుచిత్రాలకు ప్రపంచమార్కెట్ వుంది.

**యన్. కృష్ణమాచారి నెల్లూరు**

ప్ర: 'స్త్రీ బుద్ధి ప్రళయాంతకం' అను సామెత 'నాదీ ఆడజన్మే' చిత్రానికి యెంతవరకు అన్వయిస్తుంది?

జ: 'దుష్టస్త్రీబుద్ధి' అనండి.

**సి. ప్రభాకరరావు నెల్లూరు**

ప్ర: బి. సరోజాదేవి, గీతాంజలిలో అంద

—తరువ 10-వ పేజీలో

### ప్రశ్నలను

ఈ క్రింది చిరునామాకే పంపాలి.
శ్రీ కొలను బ్రహ్మానందరావు,
69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
మద్రాసు—33.


## నెర్వొటాల్

నరముల బలహీనత -
- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, చక్కని దేహదారుఢ్య మొసగును. నిస్సాక, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లతీత,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్లు, చేతులు మంటలు, తిమ్మిరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసము కలిగించుటలో దీనికు మించిన ఔషధము మరొకటి లేదు.

8 జౌ॥ సీసా 5-75 న పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : రాజవీధి - నెల్లూరు.
రాజవీధి - గూడూరు.
బజారు వీధి - నాయుడుపేట.



## పిండి మిషన్ అమ్మబడును

నెల్లూరు కాకర్లవారివీధిలో వున్న నా తాలూకు పిండిమిషన్ అమ్మబడును మిషన్ ఫారిన్ది - యావత్తు సామానులతో యివ్వబడును.

గుండాల సుబ్బమ్మ,
ఆస్పత్రిరోడ్డు నెల్లూరు.


### కాకినాడ ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

S C. 612 of 60 E. P. 321 of 64

ముంజులూరి కనకదుర్గ జగదాంబ సాకీన్ కాకినాడ —వాది. (D. H)

పితాని సత్యరాజు వగైరాలు సా॥ యింద్రపాళెం —ప్రతివాదు (J. Ds.)

ఈ నెంబరు డిక్రీనిబట్టి యీ క్రింది షెడ్యూలుదాఖలా స్థిరాస్తి జప్తుఅయినది. హైకోర్టువారియెదుట 16–3–65 తేది 11 గంటలు లగాయతు వేలం పాడబడును.

వేలంకాబడు స్థిరాస్తి షెడ్యూలు:- తూ. గోదావరిజిల్లా కాకినాడ తా॥ కాకినాడ సబ్ రిజిష్టరులో చేరిన కాకినాడ సూర్యారావుపేట సివారు యింద్రపాళెం గ్రామం తా॥ సర్వే నె 23/4 రు పూరా య 1–40 ట్లలో పడమర బల్లు గన్నెమ్మకు విక్రయించిన య 0–05 ట్లుగాక మిగతా య 0–26 ట్లు తిరాయితి మెరకభూమికి హద్దులు:- [తూ] దొడ్డి బావన్న వగైరాలభూమి [ద] రాజవీధి [ప] గవర్నమెంటు పంటకాల్వ కొంతమేర, యీ భూమి తా॥ కట్టవ అపకల పెంకె వెంకన్న భూమికొంత [ఉ] కాద అప్పారావు తా॥ భూమి. 2-వ ప్రతి డిటో గ్రామం తా॥ డిటో సర్వే నెంబరు తిరాయితీ మెరక భూమిలో య 0–01 ట్ల భూమికి హద్దులు:- [తూ] సూతివట్టు స్థలం [ద] రాజవీధి [ప] ఉమ్మడి మార్గం [ఉ] పంపన సూరన్న యింటిగోడ సదరు హద్దుల మధ్యస్తమయిన రెండు ప్రతుల తిరాయితి మెరకభూమిన్నీ 2-వ ప్రతిలోని తాటియాకుల యిల్లు తలుపులు ద్వారబంధములు పైకప్పు రెండు ప్రతులలోని నానావిధవంవృక్షములు వగైరాలునహా. వక్తావి రమణమ్మగారి పేరను ప్రతివాదులు వగైరాలు రూ. 300/- లు బదులుపుచ్చుకొని సదరు సొమ్ము నెల 1–కి 100 కి 0-12-0 ల వంతున వడ్డీతో వసూలు యిచ్చుటకు 14–5–54 తేదిన వ్రాయించియిచ్చిన రిజిస్టరి ఆస్వాధీన తనఖాపత్రం బాకీకిలోబడ్డి వేలం కాబడును. తనఖా బాకీకిలోబడ్డి D. H. కిమ్మతు రూ. 100–00 లు.

—బి. వి. గోపాలకృష్ణ అడ్వొకేటు.

## శూలహరిణి



పరిణామ శూలలకు (లేక) కడుపు నొప్పులకు.

వ్యాధిలక్షణము:- గర్భ గోళములోను; వెన్నెముక యందును భరింపరాని నొప్పి - గుండెభాగములో మంట, పేగులుఅరచుట, కడుపు ఉబ్బరము, పులి తేపులు, వెక్కిళ్ళు, వాంతులు, మలబద్ధకం, ఈ లక్షణములు ఉండును. పైవ్యాధి ఎన్ని సంవత్సరాలనుండి వున్ననూ, ఎంత సోడా పుప్పు సేవించివున్ననూ బాగుఅగును. ఆపరేషను అవసరంలేదు. 15 రోజుల ఔషధం రు. 21/-. రు. 5/- అడ్వాన్సు పంపాలె.

**పి. సుబ్రహ్మణ్యం.**

**అనుభవ వైద్యశాల,**

ఫోన్: 71. నెల్లూరు-2.



### కడప సబార్డినేట్ జడ్జికోర్టులో

E. P. 27 of 64 O S 45 of 63

పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, చిన్న రెడ్డివల్లె కమలాపురం తాలూకా —వాది.

1. టి. బి. సీనమ్మ w/o రామవాదారి 2. టి. వి. లక్ష్మణ s/o డిటో 3. టి. బి. పి క్షత్రవత్సలాచారి మైనరు గార్డియన్ తల్లి 1. సీనమ్మ 4 టి. బి. వెంకటశేషమ్మ నె 1, 3 & 4 రు సాకిన్ కడప టవున్ నె 2 రు సాకిన్ జె. ఇ. నెయిపల్లి ప్రాజెక్టు నెయిపల్లి —ప్రతివాదులు.

వాది ప్రిలిమినరి డిక్రీజారీక్రింద ప్రతివాదుల తాలూకు ఆస్తిని సైకోర్టువారియెదు 27-3-65 తేదిన పబ్లిక్‌గా వేలంవేయబడును.

షెడ్యూలు:- కడప డి॥ కడప సబ్ డి॥ కడప మునిసిపల్ యేరియాకుచేరిన కడప మునిసిపల్ పాతవార్డు నె 15 రు కొత్తవార్డు 4 కు చేరిన దేవారివాండ్ల వీధిలోని పాత డోరు నెం. 315 క్రొత్తడోరు నె 10 రు గల మిద్దెయింటికి చెక్కుబంది: [తూ] యస్. నాగరాజు, యం. శ్రీ ష్టా రెడ్డిగారి యిండ్లు [ప] పబ్లిక్ రోడ్డు [పు] ములముడి రామయ్య యిండ్లు [ద] పాలగిరి ముద్దుగుంట్ల ఓబుల్ రెడ్డి యిల్లు యీ లోగావుండే వుత్తరం - దక్షిణం మూడు అంకణములు పారుగచ్చుమిద్దె యిల్లున్నూ యీ యింటికి ముందుకాంపౌండు గోడల లోగావుండే బయలుజాగాయున్నూ ఈ జాగాలోయుండే వేప వగైరా చెట్లున్నూ ఈఇంటికి తూ॥భాగంలో దొడ్డిజాగావున్నూ యిందులోవుండే బావి రాళ్ళు వగైరా లున్నూ యీ యింటికి ముందు వెనుక [పు-ద] ప్రక్కలవుండే కాంపౌండు గోడలున్నూ యీ యింటికి [పు-ద] దిశలలో వుండే బయలుజాగాయున్నూ యీయింటికి యావత్తు అడుగుజాగా పైసామానులు తలుపులు ద్వారబంధనాలు వగైరా యీయింటికి సంబంధించిన యావత్తు యీజు మెంటు హక్కులు తూ॥ భాగంలోవుండే కక్కసు యావత్తు కట్టడములున్నూ కోర్టువారి క్రయం రూ. 8,000/- లు.

—వి. రామిరెడ్డి,
వాది అడ్వకేటు.



### నంద్యాల డి॥ ము॥ కోర్టులో

Small 90 of 60 E. P. 392 of 64

బోగనాడుల వెంకటసుబ్బయ్య —వాది.

గద్దె గురప్ప —ప్రతివాది.

ఈ నెంబరులోని ప్రతివాది తాలూకు బస్వాపురం మహదేవపురం గ్రామాదులలోని స్థిరాస్తులు యీ డిక్రీ జారీలోకిగాను పైకోర్టువారివల్ల 17-3-65 తేదిన 10½ గంటలనుండి 5 గంటలవరకు వేలం వేయబడును. వేలం షరత్తులు, ఆస్తుల వివరం వాది అడ్వకేటుగారి ఆఫీసులోను, సైకోర్టులోను తెలుసుకొనవచ్చును.

—ఎ. శేషగిరిరావు,
వాది అడ్వకేటు.


# ** రైతులోకం **

(4 వ పేజీ తరువాయి)

తేలింది. అంతేకాక, భాస్వరాన్ని అధికముగా పెట్టివుంచడంద్వారా సరఫరా చేసినట్లయితే ధాన్యము, గడ్డి తక్కువే అయినాయి. భాస్వరం విషయంలోకూడా ఫలితాలు యింతే!

## సేంద్రియపు ఎరువులను, ఫాస్ఫేటును కలిపివేయడం

సూపర్ ఫాస్ఫేటుతోసహా సేంద్రియపు ఎరువులను వివిధప్రమాణములలో కలిపివేసినట్లయితేమొక్కలకులభించేభాస్వరము కూడా పెరుగుతుందాఅనేవిషయం వంటను బట్టి, మొక్కలు పీల్చుకునే సారాన్నిబట్టి ఈ పరిశోధనలలో పరిశీలింపబడినది. స్థానికముగా లభించే నాలుగు రకాల సేంద్రియపు ఎరువులు దీనికి వుపయోగించబడినవి. ఇవి నగరికేనరిరొట్ట, పశువులపెంట, ఎండుగడ్డి, వెంపుమడ్డి వీటిని ఈ క్రిందివిధముగా వుపయోగించడం జరిగింది.

1. దమ్ముచేసే సమయంలో 400 పౌనుల సేంద్రియపు ఎరువుతోసహా ఫాస్ఫేటు.

2. ఆఖరిసారి దమ్ముచేసేటప్పుడు, సేంద్రియ పదార్థములు బాగా చివికిన తర్వాత ఎకరానికి 400 పౌనుల సేంద్రియ పదార్థములు.

3. దమ్ముచేసేసమయంలో ఎకరానికి 800 పౌనుల సేంద్రియ పదార్థముతోసహా ఫాస్ఫేటు.

4. సేంద్రియపదార్థము చివికినతర్వాత ఎకరానికి 800 పౌనుల సేంద్రియ పదార్థమువంతున ఫాస్ఫేటు.

ఎకరానికి 45 పౌనుల ఫాస్ఫారికాసిడ్ సరఫరాచేయడానికి సరిపోయిన సూపర్-ఫాస్ఫేట్ వుపయోగించబడింది. ఊడ్పుల తర్వాత 30 రోజులకు 30 పౌ. నత్రజనిని సరఫరాచేయడానికి పిలయ్యే అమోనియం సల్ఫేటు వుపయోగించబడింది. దీనిలో సేంద్రియ పదార్థములద్వారా సరఫరా చేయబడిన నత్రజనితోసహా 30 పౌనుల నత్రజనిని యిచ్చే అమోనియం సల్ఫేటు వుపయోగించబడింది. పైనచెప్పిన నాలుగు విధాల సేంద్రియపు ఎరువులు ఒకే విధముగా భూమికి మంచినిచేశాయి. అందుచేత ఈ పరిశోధనలద్వారా తేలినదేమంటే ఈ ప్రాంతపు భూమిలో పైనచెప్పిన రసాయనికపుఎరువులతోపాటు వివిధరకాల సేంద్రియపు ఎరువులను వుపయోగించినప్పటికీ ఏమంత లాభం చేకూరినట్లు కన్పించలేదు. ఐనా, వివిధరకాల నేల, వాతావరణ పరిస్థితులకుచెందిన ప్రాంతములలో ఈ పరిశోధనలను కొనసాగించినట్లయితే ఫలితాలేవిధముగా వుంటాయో పరిశీలించవలసివున్నది.

—[ఐ. సి. ఎ. ఆర్.].

## జనవాణి

(4 వ పేజీ తరువాయి)

ప్రొబెషన్ డిక్లేరుచేయలేదు. సర్వీసు 3 సంవత్సరాలు. మూడు ఇంక్రిమెంట్లు రావలసివుంది. హెడ్మాష్టరుద్వారాకూడా వ్రాసి పంపుకున్నాను. ఇంతదాక మోక్షంలేదు. జి. ప. వారిద్వారా నాకుమోక్షం యెప్పుడు ప్రాప్తిస్తుందోమరి, నాతోపాటు నియమింపబడ్డ వుపాధ్యాయులకు. రావల్సిన యింక్రిమెంట్లు త్వరలోనేవస్తే మాకంతకంటే మేలేముంటుంది?

—ఒక బాధితుడు

*

### కలరా ఘాతం

కోవూరుతాలూకా గ్రామాల్లో చాలచోట్ల కలరా వ్యాపించివుంది. జిల్లాహెడ్‌క్వార్టర్సు హాస్పిటల్ కు దాదాపు రోజూరావడం, కొంతమంది చనిపోవడం జరుగుతున్నది.

హెల్త్ఇన్‌స్పెక్టర్లకొరకు అర్జీలు అనేకచోట్లనుంచివస్తున్నా స్టాఫ్ తగినంతలేదని వెంటనే సాయంచేయలేకపో తున్నారు. కొన్నిచోట్ల ఒకటూరి కలరా ఇనాక్యులేషన్ చేసినవారికికూడా కలరా తగులుతున్నది. క్రితంసారియిచ్చిన మందుమంచిది కాదని మరలా ఇనాక్యులేషన్ చేస్తున్నారు. ఏమిటీగొడవలు, ఏమిటీగోడు? సమితి అధ్యక్షులు అదనపుస్టాఫ్‌నురప్పించి నిరోధకచర్యలు తీసుకోకపోతే యెట్లా?

—జి. రామచంద్రయ్య
కోవూరుసమితి క. పా. కార్యదర్శి

*

### పశువులకుకూడానా శిక్ష?

సూళ్లూరు పేటతాలూకా ఆఫీసు ఆవరణంలో సుమారు 50 పశువులు తిరుగుతుండడం, వాటిని వెలుపలకు రానీకుండాగేటు మూసివేసి పౌకజవాను కావలాకాయడం చూసి కారణమేమని విచారించగా, శిస్తులు-లోన్లు చెల్లించని రైతులవద్దనుండి జప్తులు చేసి తోలుకొచ్చిన పశువులని తెలియవచ్చింది!

సకాలానికి శిస్తులువగైరాలు ప్రభుత్వానికి చెల్లించకపోవడం ప్రజలతప్పే. మామూలు కాలంలో రైతులవద్దకుపోయి సకాలంలో వసూళ్లచేయకపోవడం ప్రభుత్వాధికారుల తప్పుకాదా? మధ్యలో నోరులేని గొడ్లుసిరు, మేతలేకుండా మట్టినాకుతూ ఆఫీసులలో శిక్షననుభవించడం ఎవరితప్పు?

సూళ్లూరుపేట డా॥ కె. మునుస్వామి

*

### వసతిలేని బస్సులు

కలువాయినుండి అయితేనేమి, సోమశిలనుండి అయితేనేమి దాదాపు నెల్లూరుకు గూడూరుకుపొయ్యే బస్సులు అరుదాకవున్నాయి. ఉదయం 6 నుండి 8½ వరకు మధ్యాహ్నం 1½ నుండి 2 వరకువుంటవి. ఆమధ్య, ఆపైన బస్సులు లేనేలేవు. ఇదేమి వసతి? కనీసం టపాలుబస్సు టైమైనా మారిస్తేబాగుండదా? అధికారులకుతోచదా?

కలువాయి —వి రామచందర్

## ఎన్. జి. ఓ. లు

(4 వ పేజీ తరువాయి)

క్లార్కు. పరిశీలనచేసే ఓపిక, వుద్దేశం వున్నతాధికారికి వుండదు. ఇందువల్లనే ప్రమతనిర్ణయాలు, వుత్తర్వులు చాలావరకు నిబంధనలకు, చట్టాలకు భిన్నంగా వుండడం, పరిపాలనలో ఇతర లోపాలు అసమర్థత, బాధ్యతా రాహిత్యం ప్రబలడం జరుగుతున్నది. ఎన్ని పరిపాలనా సంస్కరణ సంఘాలు ఏర్పడినా ఈ పస్థితి తొలగడం లేదు.

ఇలాంటిస్థితిలో తిమ్మారెడ్డిగారి నాయకత్వం క్రింద ప్రదేశ కాంగ్రెసు వారో, ఐ ఎన్ టియుసి వారో ఎన్. జి. ఓ లను వ్యవస్థీకరించడం ప్రారంభిస్తే, ఇక మనకు ప్రతిప్రభుత్వ కార్యాలయంలో కాంగ్రెసు గుమస్తా, కమ్యూనిస్టు గుమాస్తావుంటారు.

ప్రజాస్వామికమైన వ్యవస్థలో అధిక సంఖ్యాకులకు ఇష్టమైనవారు, వారి విశ్వాసాన్ని చూరగొన్నవారే బాధ్యతగల స్థానాలకు ఎన్నికవుతారు. ఉద్రేకపరులైన అతివాదులుకాక సమర్థులు, బాధ్యతాయుతులు ఇలాంటి స్థానాలు ఆక్రమించడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించ గలిగితే, తిమ్మారెడ్డిగారు దేశానికీ, కాంగ్రెసుకూ ఇంకా హెచ్చుసేవచేసిన వారవుతారు.

## అదుర్తికి సన్మానం

(9 వ పేజీ తరువాయి)

సినిమాలుతీసి ప్రేక్షకుల జేబులు కొల్లగొట్టే వారికి ఆ చరిత్ర తిరగేసేవోపిక యెక్కడిదంటారా?

మీ 'సుమంగళి' చిత్రం విషయంలో మీరు నరైననమాధానం చెప్పకోలేక-గోపాలరెడ్డిగారు పాతసుమంగళి చూడకుండానైనా వుండాలి, లేక మీ 'సుమంగళి' అర్థంకాకుండైనా వుండాలి-అని అన్నారు. మీరు చెప్పినట్లు వ్యాపార సరళిలో తీసిన మీ 'సుమంగళి' లో ప్రేక్షకులకు అర్థంకాని, ప్రేక్షకుల మేధకు అందని గొప్పతనం వుందంటారా? వ్యాపార సరళితో తీసే చిత్రాలు, కళా దృష్టితో చూచేవారికి, ఎట్లా అర్థమౌతాయి? అసలు యిదే పేరుతో యిదివరకు ఉత్తమంగా నిర్మించిన చిత్రంపేరును అర్థం పర్థంలేకుండా మీ చిత్రానికి తగిలించుకోడానికి ఆ పేరు ఎంతమాత్రం అతికిందంటారు?

మీనన్నానవత్రంలోవున్న వాక మద్దుతునక-మీ "తేనెమనసులు" చిత్రం ప్రేక్షకాళిపై వస్నిటిజల్లు కురిపించబోతున్నది. అనేవాక్యాన్ని ప్రస్తావించి యీ చిత్రం విడుదలైన తర్వాత వన్నీటిజల్లే పడుతుందో, లేక తమపై వడగండ్లవానే కురుస్తుందో తెలియదన్నావు. ప్రక్షకులు చిత్రంవద్యాక వడగండ్లవానే కురిపిస్తే, దెబ్బలుతినిచచ్చి, వీరస్వర్గమలంకరించగలనని అన్నావు. మీరన్నట్లు కళకోసంగాక, కాసులకోసం ప్రాకులాడడం విరోధితమవుతుందా? తమరు వీరస్వర్గ మలంకరించే ధాన్సును ప్రేక్షకులు కల్గించరులేండి. అంతా అతినూతన తారలతో, సరికొత్త నటీనటులలో సినిమాతీకారనే సాహసిక ప్రయోగశీలిగా అభినందనలను తప్పక ముంచెత్తుతారు.

అదుర్తిగారూ! మీరు ఆవేశంలో 'బ్లైడ్ ప్రెజర్' యెక్కువైపోయి చాలాచాలా అపస్వరాలు అలాపించారు. గోపాలరెడ్డిగారి ప్రశ్న, అతనొక్కడిదేకాదు ప్రేక్షకులంతా మీముందు వుంచినప్రశ్న. సినిమా వాకకళఅని గుర్తుతెచ్చుకోమని కోరుతున్నాము. లేదు,మీరన్నట్లు వ్యాపారమే అనుకొంటే-తేనెనుసీసాల్లోకితీసి అమ్ముకొనేవ్యాపారమే అనుకొంటే-తేనెపేరుతో బెల్లపునీళ్లకలిపే కల్మషవ్యాపారం చేయకండి. నిక్కచ్చి అయిన వ్యాపారమే చేయండి. సినిమాల పేరుతో విదంటే అది తీసి ప్రేక్షకులపైకి త్రోయకండి. అదే ప్రేక్షకుల మనవి.

## ఉయ్యాల జంపాల

(9 వ పేజీ తరువాయి)

చూడకపోతారా, చూస్తే మనడబ్బులు మనకు రాలకపోతాయా అనే ధీమాతోనే యీచిత్రాన్ని తొలినుంచి తుదిదాక నిర్లక్ష్యంతో తీసిపారేశాడు తిలక్ మహాశయుడు. మోటునరసాలుగాక మృదు నరసాలు మనసినిమాల్లో అసలు వుంటయ్యా అనేవారికి యీచిత్రమేసాక్షి. దీంట్లో మీనాకుమారి - చలం జంటసరసాలే సాక్ష్యం.

మరిదాను, ఈ చిత్రంలో 'సెటైర్' లాంటిదికూడా కొంచెం వుందండోయ్, ప్రేక్షక మహాశయులారా! ఎలిమెంటరీ స్కూలు మేష్టరుగాను, గ్రామపోస్టు మాష్టరుగాను వుంటూ అక్కడొక షణం, యిక్కడొకక్షణం గడుపుతూ రెంటినీ భ్రష్టుపట్టించడమంటే యేమిటో ప్రేక్షకులకు కన్నులుగట్టేటట్లు చూపాలని కాబోలు యీ చిత్రంలో 'రమణారెడ్డి' పాత్రను రూపొందించాడు దర్శకుడు. ఈస్కూల్లో ముందు మేష్టారుగాచేరిన జగ్గయ్య, అతర్వాత మేష్టారుణిగాచేరిన వానంతి యిద్దరూ కూడబలుక్కొని అధునికంగా పిల్లలకు పాఠాలెట్లాచెప్పాలో చూపాలని ధ్యాసపెత్తూ, కోలాటభజన చేస్తూ, పాటలుపాడ్తూ, పాఠాలు చెప్పడం చూస్తే ఇది పిల్లలచిత్రంగాకూడా మనప్రభుత్వంవారిచేత పరిగణింప చేయాలని దర్శకుడు తాపత్రయపడ్డాడా అనే అనుమానం కూడావేస్తుంది. ఏమైతేనేం చిత్రంఆసాంతం అద్వాన్నంగావుంది. ఒక్కమాటలో చెప్పాలంటే వెండితెర కళావ్యాపారం యెంతగా వెర్రితలలువేస్తున్నదో వెంటనే అర్థమవుతుంది యీ చిత్రం చూసినవారికి.

## ప్రశ్నోత్తరావళి

(9వ పేజీ తరువాయి)

మగా వుండేదెవరు?

జ: అందమంటే పీద్రుష్టిలోనాలని!

**ఆర్. నరసింహులు నెల్లూరు**

ప్ర: రాజనాల ఏచిత్రంలోనైనా సావిత్రితో హీరోగా నటించాడా?

జ: రాజనాల ఫిలింపరిశ్రమలోకిరావడమే విలన్ గా వచ్చాడు. మొదటిచిత్రం 'ప్రతిజ్ఞ'లోనే సావిత్రితో నటించాడు.

**పి. వి. కె. రెడ్డి గూడూరు**

ప్ర: మీకు ప్రభుత్వంగాని, లేక సినిమావారుకాని కొంత ముట్టజెపుతారని భావిస్తున్నాను. నిజమేనా?

జ: మీరు దురభిప్రాయంలోవున్నారు. ఈ పత్రికవారే నాకు ముట్టజెపుతారు.

**ఏ. గుండు నెల్లూరు**

ప్ర: రాజనాల అసలుపేరు, అడ్రసు తెల్పుతారా?

జ: రాజనాల కల్లయ్య. 15 సింగారముదలివీధి, టి.నగర్, మద్రాసు-17. అడ్రసు మారిందికాబట్టేరాశాను అనేవిషయాన్ని గ్రహించండి.

**కె. శ్రీనివాసులు శాఖవరం**

ప్ర: 'వీలునామా' చిత్రంలో హీరో ఎవరు? అతనిపాత్ర యేరకంగావుంటుంది?

జ: జగ్గయ్య. డిటెక్టివ్‌చిత్రంకాబట్టి అయనపాత్ర బాగుంటుంది.

ప్ర: 'దిల్ ఏక్ మందిర్' చిత్రం 25 రోజుల్లో నిర్మితమైనది నిజమేనా? అలా నిర్మించిన తెలుగుచిత్రాలేవైనావున్నాయా?

జ. నిజమే! తెలుగులోలేవు.

ప్ర: 'సీతారామకల్యాణం'లో ఘంటసాల నటించాడని నేనంటే, లేదంటుంది మా శ్రీమతి. ఎవరిది నిజం?

జ: మీ శ్రీమతిని కాదనకండి.

**పి. నాగేశ్వరరావు చాగణం**

ప్ర: ఎస్. వి. రంగారావు, గుమ్మడి ఒకే రకంపాత్రనునటిస్తే మొగ్గ ఎవరివైపు?

జ: తమిళ 'శారద' లో రంగారావును, తెలుగు 'సుమంగళి'లో గుమ్మడిని చూచి తేల్చుకోండి.

**కోదండరామానాయుడు దగదర్తి**

ప్ర: 'రామదాసు'లో రఘురామను కబీర్ బ్రతికించేఘట్టంలో కబీర్ పాదాలకు కాసేపు పాదుకలువుండి మరి కాసేపటికి కన్పించవు, ఎలాపోయాయవి?

జ: తెలుగుచిత్రాల్లోవుండే సాధారణ కంటిన్యూటీలోపంయిది.

**విజయకుమారి పొన్నలూరు**

ప్ర: ఒకపత్రికలో అంజలీదేవికి ఇద్దరు కుమారులుఅని; ఆదినారాయణరావుకు ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి అని ప్రచురించింది. మరి వారిరువురు దంపతులుకారా?

జ: రెండూ యదార్థమే. ఆదినారాయణ రావుగారి అసలుసంసారం వేరేవుందని దాన్నిబట్టి మీకు అర్థంకాలేదా!

**కె. పెంచలయ్య గూడూరు**

ప్ర: 'మంచిమనిషి'లో గీతాంజలి ఇంటివద్దకూడా నర్సుడ్రస్‌లోనే వుండుటకు కారణం?

జ: ఆ డ్రస్‌లో గీతాంజలినిచూచి సూటిలు వేసేవారికోసం.



(5 వ పేజీ తరువాత)

ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంలో శ్రీయుతులు దువ్వూరు వీరరాఘవరెడ్డి, మస్తాన్ రెడ్డి, వల్లూరు దశరథరామయ్యగారలు మంత్రిగారి గౌరవార్థం అల్పాహారవిందు గావించారు. శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి ప్రభృతులుకూడా మంత్రిగారి స్వాగత వర్గంలోవున్నారు. హైస్కూలులో శాశ్వత భవనాన్ని ప్రసాదించవలసిందిగా స్కూలు కమిటీ పక్షంగా శ్రీ కాకుటూరు సుందర రామరెడ్డి మంత్రిగారికి విజ్ఞప్తి చేసారు. సహాయానికి మంత్రిగారి వాగ్దానం లభించింది. వల్లూరు పరిసర గ్రామాల భూములను వెల్లువనుండి విముక్తి చేయుటకు, పువ్వు పేరులో కలువకాల్వను మంజూరుచేయించవలసిందిగా శ్రీ వల్లూరు దశరథరామయ్య మంత్రిగారికి ఒక నివేదిక సమర్పిస్తూ విజ్ఞప్తిచేసారు.

## చిల్లకూరు దహనాలు

14 తేదీ పగలు 11 గంటల సమయంలో రోడ్డు సమీపంలోవున్న 15 వరి కుప్పలకు యెవరో పశువులవద్దవున్న పిల్లలు నిప్పపెట్టారు. గూడూరు ఫైర్ యింజన్ వచ్చి నీళ్ళుకొట్టిందిగాని, 15 తేదీవరకు అవి పూర్తిగా చల్లారలేదు; ఇంకా మండుతూనేవున్నవి. ఈ 15 కుప్పలలో 14 చెత్తవి, ఒకటి వడ్లకుప్ప. ఇది శ్రీ బెస్సూరు వేమారెడ్డిగారిది. రైతులు అప్రమత్తతతో వుండాలని ఈ కుప్పలదహనం ఒక హెచ్చరిక. —ఒ. వి.

## రేవూరు వివాహం

ఆత్మకూరుసమితి ఉపాధ్యక్షుడు శ్రీ దేబిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి అనూరాధకు, శ్రీ పాలపాటి నారాయణరెడ్డిగారి కుమారుడు శ్రీ నాగరాజరెడ్డి బి. ఎస్‌సి. కి 7 తేదీ రాత్రి వివాహముజరిగింది. మంత్రి శ్రీ పి. సి. ప్రభృతులు శుభసందేశాలుపంపారు. జిల్లానాయకుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, నెల్లూరులో మంత్రుల కార్యక్రమాలతో సతమతమవుచుండికూడా, రాత్రికిరాత్రి వివాహానికివచ్చి హాజరువేసుకొనిపోవడం, వధూవరుల తల్లిదండ్రులకు ఆనందాన్ని కల్గించింది.

ఈగ్రామంలో యీ రెండు కుటుంబాల కలయిక, గ్రామాభ్యుదయానికికూడా దోహదకారిఅని చెప్పవచ్చు. —ఒ. వి.

## సూళ్లూరుపేట పూజ

హైస్కూలు 12 వ తరగతి విద్యార్థులు సరస్వతీకటాక్షానికై 11 తేది సరస్వతీదేవి పూజగావించారు. తెలుగుపండితుడు శ్రీ నరసింహాచారిగారు మంత్రపఠనం గావించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించిన సభలో డాక్టరు వి. దశరథరామరెడ్డి ప్రభృతులు చక్కని హితబోధ ప్రసంగాలుచేశారు. ఈ సందర్భంలో రాత్రిపాఠశాల ప్రారంభించబడింది. —అయితా సత్యనారాయణ

## వరగలి హిందీ మండలి

హిందీ ప్రేమిమండలి ప్రథమ వార్షికోత్సవం డాక్టరు జి. వెంకటేశ్వర అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. రామరెడ్డిగారిచే యోగ్యతాపత్రాల ప్రదానం జరిగింది. హెడ్మాస్టరు శ్రీ సి. జి. కృష్ణరావు, శ్రీ వి. రామచంద్రారెడ్డి, శ్రీ ఒ. వరదరాజులుగారలు హిందీ భాషావశ్యకతనుగూర్చి మాట్లాడారు. శ్రీ కె. శేషారావు ధన్యవాదములు చెప్పారు. —ఒ. వి.

## రామాయపట్నం మండలి

6 తేది శ్రీమతి వి. దేవకమ్మ అధ్యక్షతన మహిళామండలి సమావేశం జరిగింది. వి. అనసూయ, బి. కమలమ్మగారలు వుపన్యసించారు. కుట్టుకేంద్రం ప్రారంభించాలని, మానవత్రికి నడపాలని నిర్ణయించుకున్నారు. మండలికి దేవకమ్మను అధ్యక్షురాలుగాను, అనసూయను కార్యదర్శిగాను; ఎ. గీతమ్మ, ఎ. కస్తూరి, పి. రామశేషమ్మ, ఎం. ప్రభావతి, జి. మరియమ్మ, బి. మాణిక్యమ్మ, అయేషా సుల్తానాగారలు సభ్యులుగా ఎన్నుకోబడినారు. —ఒ. వి.

— —

# కూనిరాగాలు

(5 వ పేజీ తరువాత)

వినియోగించే ప్రత్యేక యేర్పాటు చట్టం పార్లమెంటుచేత ఆమోదముద్ర పొందిందే గదా! ముఖ్యమంత్రులసమావేశాల్లో ఉపాధికారభాషా విషయమై చర్చలు జరిగి నిర్ణయాలు తీసుకోబడినవేగదా! అంత ముందుగానే స్పష్టంగా తెల్పినా, అప్పుడెప్పుడూ అంతగా కనపడని యీ హిందీ వ్యతిరేక అల్లర్లు యిప్పుడింత వుధృతంగా చెలరేగడమేమిటి? మన యింట్లో వొక మనిషి ప్రాణం దీర్ఘవ్యాధితో కొట్టుమిట్టాడుతుంటే నిష్పట్టంగాచూస్తూ కూర్చొని, తీరా ప్రాణం హరీమన్న తర్వాత యింటిల్లపాదీ గొల్లుమన్నట్టుగా లేదూ యీ గొడవంతా చూస్తుంటే!

ఇక ప్రభుత్వధోరణి చూస్తామా అంటే 1950 లోనే హిందీ అధికారభాషా శాసనం వచ్చినా, దేశస్థాయిలో హిందీవ్యాప్తికిగాని, రాష్ట్రాలస్థాయిలో ప్రాంతీయభాషా పెంపుదలకుగాని యేలాంటి బృహత్తర చర్యలు తీసుకోకుండా, ఆ వాతావరణాన్నే కల్గించకుండా, సమస్యను నానవేస్తూ, వొక్కసారిగా అపరిపక్వదశలోకుమ్ముదుమ్ముగా రంగంలోకి ప్రవేశించి హిందీని బలవంతంగా రుద్దడానికి వుద్యమించడంలో నా కెట్లాంటి సబబూ కన్పించడంలేదు. ఇంత దీర్ఘవ్యవధిలో ప్రభుత్వపరంగా అట్లాంటి చర్యలే తీసుకొనేవుంటే యిప్పటికి వొక తరంవారికైనా హిందీతో కాస్త పరిచయం కలిగి పరిపాలనాస్థాయి చేకూరివుండేది.

అవేమీలేకుండా యిట్లా వొక్క పెట్టున హిందీ ప్రవేశపెట్టబడితే అధికారి వుద్యోగ నియామకాల్లాంటివిషయాల్లో హిందీయేతర ప్రాంతాలకు తీరని అన్యాయమే జరుగుతుంది. అసలు భాషాసమస్య అనేది కేవలం వుద్యోగ నియామక–పంపిణీలకే పరిమితమైందికాదు. ప్రజల నిత్యనైమిత్తిక సమస్య. ఈదేశంలో వివిధజాతి ప్రతిపత్తులసమస్య. ఈ గుర్తింపువల్లనే, యీ ఆవేశంతోనే యీ అల్లర్లు వుధృతమైనాయి. ఈఅల్లర్లు అవాంఛనీయమే అయినా, యీ వ్యతిరేకతమాత్రం అర్థంలేనిది కాదేమో.

ఇట్లాంటి పరిస్థితుల్లో మద్రాసులో జరిగిన తీవ్రమైన అల్లర్లు కాస్త సద్దుమణిగాయనుకొన్న మరుక్షణమే మద్రాసుకు చేరువలోవున్న నెల్లూర్లో చెలరేగడంలో ఆశ్చర్యమేమీలేదు. అల్లర్లు చెలరేగాలేకాని, రౌడీలు, గూండాలు, పనిపాటాలేని అల్లరి జనం ప్రతిగొందిలో సంచుచేసుకొని విచ్చలవిడిగావుండే యీరోజుల్లో అరాజకం నిప్పరవ్వలాగా రాజుకోకతప్పదు. పన్నెండుగంటలపాటు సరిగ్గా అదే జరిగింది నెల్లూర్లో. విద్యార్థులతో ప్రారంభమైన యీవుద్యమం నానాపాయలైపోయి, నానారూపాలదాల్చింది, అరాజకానికి దారితీసి, దీన్ని అదుపులోపెట్టలేక నెల్లూరు వీధుల్లో ప్రభుత్వం పట్టపగలు అదృశ్యమై పోలీసు కాల్పులకు దారితీసి నెల్లూరు అల్లరి పాలై నలుగురు నోళ్ళల్లో నానివార్తా ప్రపంచాన్ని ఆవరించింది.

ఈ అరాజకమైన వాతావరణంలో విలేఖరి అనేవాడిపాత్ర సహజంగా బహుక్లిష్టమైనదని వేరే చెప్పనక్కర్లేదు. మా ప్రత్యేక విలేఖరి కథనం మొదటిపేజీల్లోనే చదివేవుంటారు. అయితే మామూలు ధిలేలరిగా పత్రికల్లో వియ్యపుగింజలా నా దృష్టిని ఆకర్షిన రెండుమూడు స్వల్పమైన చిన్నవిషయాలు చెప్పి ముగిస్తాను.

నాతోబాటు సహవిలేఖరిగా వుంటున్న నెల్లూరు పి. టి. ఐ. విలేఖరిగారున్నారే, పాపం విచిత్రమైన వార్తను ఆకాశంలోకి వదిలారు–నెల్లూరు పోలీసు కాల్పుల్లో వొక ఆడమనిషి మరణించిందని. ఈవార్త తంతులద్వారా ప్రచారమై రాత్రి అయిందో లేదో పాకిస్థాన్‌రేడియోలో విన్పించింది, పత్రికల్లో కనిపించింది. ఇంతజరిగిం తర్వాత ఇదిచూసి యీ ఆశ్చర్యకరమైన వార్తను విని నవ్వాల్నో యేడవాల్నో అర్థంకాలేదు.

ఈ పోలీసుకాల్పుల్లో వాడబడిన టేర్ గ్యాస్ (బాష్పవాయువు) కూడా నాలో కొన్ని స్మృతులను రేకెత్తించింది. పూర్వం నేను చిన్నపిల్లవాణ్ణిగా వుండేరోజుల్లో యిలాంటి సంఘర్షాల్లో పోలీసు బాష్పవాయువు ప్రయోగిస్తే దగ్గరున్నజనం వళ్ళు తెలియకుండా కొద్దిసేపు మైకంకమ్మి యెక్కడికక్కడ పడిపోయేవారు. కాని ఇప్పుడో! బాష్పవాయువు ప్రయోగిస్తే జనంకంట్లో నలుసు పడ్డట్టుకూడా అనిపించలేదు. మన డి.డి.టి. మందులకు నల్లులు, దోమలు దావనట్లు, ఈబాష్పవాయువు ప్రయోగానికిజనం చెదిరిపోవడమేలేదు. ఏమిటోమరి యీ నకిలీ సరుకు! ఈ బాష్పవాయువుకూడా సరిఅయిన స్టాకు సమయానికి పోలీసుల దగ్గరలేకపోయిందనికొందరు వ్యక్తంచేసిన అనుమానంలో నిజంలేకపోలేదనిపించింది.

ఇదంతా వొకయెత్తు. అంతా అయిపోయినతర్వాత పోలీసులమైకు ప్రకటనలు మరోవంతు. తీవ్రతమంతా చల్లారిపోయిం తర్వాత పోలీసులు గుంపులు గుంపులుగా చేరి వ్యానుల్లో అరుచుకుంటూ పోవడం–144 సెక్షన్ అమల్లోవుంది, గుంపులు గుంపులుగా వుండొద్దు–అని అరుచుకుంటూ పోతూవుంటే, వారిముందరే జనం గుంపులు గుంపులుగా చేరివుండడం చూసిన నాబోటివాడికి 144 సెక్షన్ అంటే పిల్లతరహాగా అన్పించింది. కర్ఫ్యూ విధించినట్లు తర్వాత వుదయమెప్పుడో పేపర్లలో చదివింతర్వాతగాని నెల్లూరువాళ్ళకు అసలు నెల్లూర్లో కర్ఫ్యూ అనేదివుందా అనేదే తెలిసిరాలేదు. అదిచదివింతర్వాత మాత్రం అసలు యింతకూ కర్ఫ్యూ అంటే యేమిటి అనే మీమాంసలోకిదిగి నెల్లూరుప్రజలువర్ధించుకోవడంనాబోటివాడికి వింతగానేవుండింది.

ఆఖరుగా రెండు చిన్నవిషయాలు: ఆరోజు హర్తాళ్ అన్నారు. అన్ని అంగళ్ళవారూ మనకెందుకులే అనిమూశారు కాని తగిన పోలీసు రక్షణేవుంటే యెవరూ అంగళ్లు మూసేవారుకాదు. అసలింతకూ ఎవరో కొంతమంది మూకవుమ్మడిగావచ్చి అర్థంపర్థం లేనివాటికంతా అంగళ్లు మూయమంటే అల్లరిమూకకు జంకి అంగళ్ళు మూసుకోవడమేమిటి? ఈ హర్తాళ్ ను మొదటే మొగ్గలోనే త్రుంచివేస్తే యింత జరిగేదికాదని టౌంకుర్రోళ్లో యిప్పటికీ కొందరు వాదిస్తూనేవున్నారు.

ఇదంతా సరేనయ్యా, కమ్యూనిస్టుల ప్రమేయముందనీ, మద్రాసునుంచి వచ్చిన డి.యం.కె.వారి ప్రమేయముందనీ, రౌడీలు రంగంలో బద్దారని అనేదాని కంటే–ఇంతగొడవ జరుగుతుంటే కాంగ్రెసు నాయకులనబడేవారు నెల్లూర్లో యేమయ్యారు? మంత్రులొచ్చినప్పుడు పూలమాలలేయడం, జవ్హార్‌జ్యోతులొచ్చినప్పుడు శివమెక్కి అడుగులేయడమేనా నాయకులపని? ఇంత జరుగుతుంటే వీళ్ల పత్తా లేనేలేదే. వాళ్ళు కొంచమైనా చెయ్యిచేసుకొంటే యీ అల్లరి యింత విచ్చలవిడిగా జరిగేదా?–అని మరికొందరు ఇప్పటికీ అనుకొంటూ పోతున్నారు. నాకు మాత్రం వీటిలో యేవొక్కదాంట్లోను పూర్తి నిజం కన్పించలేదుగాని, వేరువేరుగాచూస్తే వొక్కొక్క దాంట్లోను కొంచెం కొంచెం నిజం కన్పించకపోలేదు.

— —

# ఓరుగాలు

(5 వ పేజీ తరువాత)

తరపన తులు కల్పించడం; కమిటీలో దాతలకు స్థానమిచ్చి, కళాకారుల అభ్యున్నతిలో వారికి ఆసక్తికల్గించడం బాగుంటుంది. కమిటీసభ్యులు వర్గతత్వాలుమాని కళాకారుల అభివృద్ధికి ఐక్యంగా కృషిచేయడము అన్నిటికంటే ముఖ్యమైనవిషయం. కమిటీకి ఎన్నికలు నిర్వహించడంకూడా అవసరమని సూచిస్తున్నాము.

* * *

ప్రజల ప్రేమాభిమానాలకు పాత్రుడైన డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ మహమ్మద్ మినబహుద్దీన్‌ఖాన్ ఖమ్మంజిల్లా పాల్వంచకు బదిలీచేయబడినసందర్భంలో, వారిగౌరవార్థం, డాక్టరు ఎం. వి. ఎల్. నరసింహారావుగారు మునిసిపల్ హైస్కూలు భవనంలో గొప్ప విందుచేసారు. పౌరముఖ్యులు, అధికారముఖ్యులనేకమంది పాల్గొన్నారు.

శ్రీ బహుద్దీన్‌ఖాన్ స్థానంలో డివిజనల్ ఇంజనీరుగా మాచెర్లనుండి శ్రీ జె. వెంకటేశ్వరరావుగారు నియమింపబడినారు.

* * *

ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ ఎన్. వి. సుబ్బరావు, కార్యదర్శిగా శ్రీ చెరుకూరి వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్‌గా శ్రీ కరవది పట్టాభిరామారావు; సభ్యులుగా శ్రీ ఎన్. ఠాకూర్‌సింగ్, శ్రీ రావినూతల హనుమంతరావుగారలు 9 తేదీ యెన్నుకోబడినారు.

* * *

చాటపాలెం వాస్తవ్యుడు పసుమర్తి కోటీశ్వరరావు, కావలి సుజాత అనుస్త్రీతో అక్రమసంబంధం కలిగి, రెండవముద్దయి పసుమర్తి భాస్కరరావు సహాయంతో ఆమెను ఆమె తండ్రికి తెలియకుండా తీసుకపోయి వివాహం చేసుకున్నాడని, నాగులుప్పలపాడు పోలిస్ పెట్టిన కేసును, ఒంగోలు అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ బి.వి. రమణగారు విచారించి, కోటేశ్వరరావుకు 6 సంవత్సరాలశిక్ష విధిస్తూ, రెండవ ముద్దయి భాస్కరరావుమీద కేసును త్రోసివేస్తూ తీర్పుజెప్పారు.

ప్రాసిక్యూషన్‌కు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ గాదంశెట్టి సత్యనారాయణ; ముద్దయిలపక్షంగా శ్రీ నాగిశెట్టి రంగరావుగారలు వాదించారు.

* * *

10 తేది సాయంకాలం "జవహర్ జ్యోతి" ఒంగోలు టవున్ వుత్తర శివార్లకు రాగా వెయ్యిమంది విద్యార్థులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా నారపరెడ్డి, గుండ్లపల్లి ఆదినారాయణ, ఎ. వి. సుబ్బరావు, డి. పోలిరెడ్డి, తాతా కన్నయ్య ప్రభృతులు స్వాగతమిచ్చి, బాండు వాద్యాలతో వుత్సవంగావించి, కొండమీద దేవాలయంవద్ద నిలిపారు. రాత్రి భజనలు జరిగాయి. 11 తేది వుదయం జ్యోతి కావలికి తరలి పోయింది.

## నందలూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 184 of 64

మందికంటి శిద్దమ్మ, భర్త కొండయ్యశెట్టి రాజంపేట తాలూకా, రాజంపేట —వాది.

చాలెంపాటి సుబ్బమ్మ భర్త పెంచలయ్యహేలు నెల్లూరు తాలూకా చిన్నచెరుకూరు గ్రామంలో వెల్లంకొండ నరసింహులు ఇంట్లో వున్నది. —ప్రతివాది.

ప్రతివాది భర్త 31–12–58 తేది వ్రాయించియిచ్చిన ఆయకదస్తావేజును బట్టి రూ. 50/- లకు దావాచేసియున్నది. వాయిదా 27–2–65 తేది. ఆక్షేపణవున్న యెడల హైకోర్టుకుహాజరై మనవిచేసుకోవలెను.

—ఆర్. సయ్యద్ కాశేమ్, అడ్వకేటు

## In the Estate Abolition Tribunal CHITTOOR.

O. P. No. 22 of 1965

Santha Devi and others —Petitioners, Land-holders.

Rani Parvathammanni —Respondent.

The petitioners have made an application for recognition of their claim for the final compensation of Rs. 1049-00 of the Inam Estate of Kammapalli in Chittoor District and tee same is posted to 6-3-65 for hearing at 11 a. m. at the District Court Chittoor. Intending objector's may lodge their objections on or before that day.

—C. P. Vasantharajan,
Advocate for petitioners.

## ప్రకటన

గూడూరు తాలూకా, చిల్లకూరు గ్రామ కాపురస్తులు 1. మద్దూరి గురవమ్మ 2. మద్దూరి పోలమ్మ, 3. భువనగిరిపాలెంకాపురస్తురాలు మల్లి బుజ్జమ్మ ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:-

మా తండ్రి చల్లా గురవయ్య 27–11–63 తేదిన వ్రాసి రిజిష్టరుచేసిన వీలునామాద్వారా ఆయన యావదాస్థులలో మాకు ముగ్గురికి 3 సమభాగములు, దానదమన హక్కులతోటి చెందచేసినాడు. 4వ భాగమును మా తల్లి చల్లా వెంకటమ్మకు ఆమె జీవితకాలము అనుభవించే ఏర్పాటుతో, ఆమె తదనంతరము మాకు దానదమన హక్కులతోటి చెందవలసినదిగా వ్రాయబడియున్నది. కాబట్టి మా తల్లి 4-వ భాగమును ఆమె విక్రయించుటకుగాని, కౌలుకు యిచ్చుటకుగాని, ఏలాటి వరాదీనముచేయుటకుగాని హక్కులేదు.

(1) మద్దూరి గురవమ్మ,
(2) మద్దూరి పోలమ్మ,
(3) మల్లి బుజ్జమ్మ.

## నెల్లూరులో ఇల్లు అమ్మబడును

నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్ పేటలో నె 4/229, 230 క్రింద 70 అంకణముల ప్లాటులో 24 అంకణముల కట్టుబడి, కప్పికోట పెంకుటిల్లు అమ్మబడును.

-: వివరములకు :-

రాజనాల రామలింగయ్య,
ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు.

## వేలం నోటీసు

నెల్లూరుజిల్లా, నెల్లూరుటౌన్ బృందావనము సర్వే నె 209 కులో య 0–63 టు గల ఇండ్లు కట్టుకొనుటకు అనువగు కడప జిల్లా, కడప తా॥ శ్రీ పుష్పగిరి మఠమునకు హక్కుభుక్తముగలిగిన స్థలమును సర్వహక్కులతో అమ్ముటకు నెల్లూరు హిందూ దేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖ అసిస్టెంటు కమీషనరుగారి అధ్యక్షమున పుష్పగిరిమఠం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేత 10–3–65 తేది బుధవారం సాయంకాలము 4 గంటలకు పైన కనపరచిన స్థలములోనే బహిరంగముగా వేలం పెట్టబడును. వేలం పాటలో పాల్గొనదలచినవారు రూ. 500 లు ధరావత్తు చెల్లించవలయును. వేలం షరతులు పాటకాలములో చదువబడును. హద్దు లు:- [తూ] డైయినేజి కాల్వ [ద] ఇరిగేషను డైయిను [ప] రైల్వే లైను [ఉ] ప్రయివేటు యిండ్లస్థలములు, రోడ్డు

—పి. నాగిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పుష్పగిరిమఠం ఆఫీసు, కడప.

# ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాత)

పోషించకు (అంటే హిందీభాషేతరులు కోరేంతవరకు ఇంగ్లీషును కొనసాగించే పోషించకు) దట్టరూపమిచ్చి రాజ్యాంగం 17 వ నిబంధనను నిలుపుదలచేయడం వుత్తమమని సూచించారు.

హిందీ భాషావాదుల దురభిమానానికి మద్దతునరగా యీ క్రింది విషయాన్ని పేర్కొనవచ్చు- అన్నిరాష్ట్రాల విద్యార్థులు మూడుభాషలను అంటే – 1 ప్రాంతీయ భాష, 2 మరొక ఆధునిక భారతీయభాష, 3 ఇంగ్లీషు- ఈ మూడింటినీ అన్ని హైస్కూళ్ళలో ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రుల సమావేశంలో మూడేళ్ళక్రితమే నిర్ణయము తీసుకోబడినదాన్ని అనుసరించి హిందీయేతరరాష్ట్రాలలో చాలమటుకు – ఆంధ్ర, మైసూరు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్‌లు హిందీని అన్నిస్కూళ్ళలో ప్రవేశపెడితే; ఒక్క ఉత్తరాదిరాష్ట్రం కూడా దక్షిణాదిభాషను బోధించడానికి నిర్ణయం తీసుకోలేదంటే, దక్షిణాదివారు అనుమానించేటట్లుగా హిందీవాదులు వ్యవహరిస్తున్నారనే అర్థమవుతున్నది. హిందీని వేర్పుబుంకేసిన జాతీయతవున్నట్లులెక్క అని కబుర్లుచెప్తే నమ్మకమయ్యేదెవరికి? వట్టి పోషింపు, త్రిభాషాసూత్రాలు భాషాసమస్యను తీర్చలేవు. వీటివెనుకవుండాల్సిన చిత్తశుద్ధిని పాటిస్తూ ఆచరణలో ప్రతిబింబిస్తేనే విశ్వాస వాతావరణమేర్పడుతుంది.

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవికి శ్రీ బిరేన్‌మిత్రాకు వారసుడుగా సదాశివ త్రిపాఠీపేరు ప్రముఖంగా వినబడుతున్నది. ఈ ఫిబ్రవరి 19 తేదీన ఒరిస్సా నాయకత్వానికి జరిగే ఎన్నికను జరిపించేందుకు కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధిగా జనరల్ సెక్రటరీ శ్రీ మనియంగాను శ్రీ కామరాజ్ నియమించారు.

కేరళ ఎన్నికలకు యింకో రెండు వారాలే మిగిలివున్నా ప్రజల్లోయేమీవుత్సాహం కానరావడంలేదట. చిల్లరమల్లరవాటితో కల్పుకొని 12 పార్టీలకు పైగానే పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ వొక్కటే ఏకాకిగా పోరాడుతూ అన్ని నియోజకవర్గాలకు పోటీపెట్టింది. మిగతాపార్టీల్లో పలుచోట్ల సర్దుబాట్లువున్నా కలయిక అనేది యేర్పడక పోటీరంగంలో నిల్చివున్నాయి.

శ్రీ నీలం సంజీవరెడ్డి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసిన ఫలితంగా డోన్ నియోజకవర్గంలో జరిగిన వుపయెన్నికలో శ్రీ సంజీవరెడ్డిగారి అల్లుడు శ్రీ పి. రామభూపాలరెడ్డి స్వతంత్ర అభ్యర్థి శ్రీ పి. వెంకటప్పను 15 వేల వోట్ల తేడాతో వోడించి గెల్చారు.

అమలాపురం వుపఎన్నికలో కూడా కాంగ్రెస్ మొదటిసారిగా విజయం పొందింది. శ్రీ నడింపల్లి రామభద్రరాజు స్వతంత్ర అభ్యర్థి శ్రీ కూచిమంచి వెంకటరత్నంమీద 4931 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం బొంబాయిలో జరిగింది. ఆంధ్ర నాయకులు శ్రీ ఆచార్య ఎన్. జి. రంగాగారు 1966 వరకు యీ తూరికూడా స్వతంత్రపార్టీఅధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీ కె. ఎం. మున్షీ, జనరల్ సెక్రటరీగా శ్రీ ఎం. ఆర్. మసానీ, జాయింట్ సెక్రటరీగా శ్రీ ఎస్. దండేకర్‌గా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా ఎం. రత్నస్వామి, ఉదయసింగ్‌నహోర్ శ్రీమతి గాయత్రీదేవి ప్రభృతులున్నారు. ఒరిస్సా, రాజస్థాన్, గుజరాత్‌లలో స్వతంత్రపార్టీ అధికారంలోకి రావాలని లక్ష్యంగా పెట్టుకొన్నారని, పార్లమెంటుస్థానాల్లో కాంగ్రెస్ అధికారాన్ని తొలగించి 125 అయినా హస్తగతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు శ్రీ మసాని ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను ఆమోదించారు.

## ఉన్నమాట—

(2 వ పేజీ తరువాత)

నేది ప్రజాప్రభుత్వమేనా? అయితే యీ విపత్కర పరిస్థితి ఎందుకు కలిగింది? మనకు ప్రాతినిధ్యం వహించేది ప్రజాప్రతినిధులేనా? అయితే ప్రజలలో పలుకుబడిగల మీరు రంగంలో నిలబడి ప్రజలను ఎందుకు వొప్పించలేకపోయారు? ప్రజలు పెడమార్గాలలో పడకుండా ఎందుకు కాపాడలేకపోయారు? అనే సంశయాలు కలిగాయి. 1962 ఎన్నికలలో ప్రజాభిమానాన్ని పొందిన కాంగ్రెసుసంస్థ, ఆ సంస్థపరంగానడిచే ప్రభుత్వాలు యింత లోనే ప్రజావ్యతిరేకతకు గురియయ్యాయా? దాని పరిణామమేనా ఈస్థితి? అనే మీమాంసకూడా కలిగింది.

కాంగ్రెసువాదులు ఆత్మవిమర్శచేసుకోవలసిన తీవ్రపరిస్థితి యిది. దేశహితైషులు లోతుగా ఆలోచించవలసిన విచిత్ర పరిణామంయిది. ప్రజాప్రభుత్వాలు వొకవిధంగా, ప్రజలు మరోవిధంగానడిచే ఈ పరిస్థితి దేశానికి ప్రమాదసూచకమంటే వుపద్రవకారి.

ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారు బలే పనిచేశారు. మంచిసమయంచూచిరాజీనామా ప్రకటించి దెబ్బలు కొట్టించుకున్నారు. తిరుగా వుపసంహరించుకొని మంత్రిత్వాన్ని నిలబెట్టుకున్నారు. విజయవంతుడైన ప్రజాప్రతినిధి అనుసరించవలసిన 'టెక్నిక్' యిదని రుజువుచేసారు.

సుబ్రహ్మణ్యంగారు హృదయపూర్వకంగా హిందీ ప్రవేశ విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానం అసమంజసమనిభావించి వుంటే, మద్రాసులో అల్లర్లు తీవ్రతిమించిన తర్వాత రాజీనామా చేయడంకాదు, అంతకుముందే నిరసనగా వైదొలగివుంటే వారినిజాయతీ వెల్లడైవుండేది. ఇప్పుడు రాజీనామా చేయడంవల్ల వారిపట్లవున్న సదభిప్రాయం ఒక్కసారి పటాపంచలైపోయింది. టిప్ పాపులారిటీకొరకు క్లిష్ట సమయంలో వెన్నుపోటుపొడిచాడనే అపఖ్యాతి వచ్చింది.

మంచిగాని, చెడుగాని చలించకుండా కొండవలె నిలచిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలమే 'శెబాష్' అనిపించుకున్నాడు.

భూదానమహర్షి శ్రీ వినోబాజీ ఎందుకొరకు ప్రాయోపవేశం చేశారో, ఎందుకు విరమించుకున్నారో, ఏమి సాధించారో నాకు బోధపడడంలేదు. ఈ గందరగోళపు పరిస్థితిలో వారి ప్రాయోపవేశం ఏకొందరు అగ్రనాయకులనుతప్ప, సామాన్యప్రజల దృష్టిని కించిత్ అయినా ఆకర్షించ గలిగిందా, కొంతైనా వారిలో చలనం కలిగించగలిగిందా అంటే నాకు సందేహమే. మద్రాసుకల్లోలం వారికి హృదయావేదనను కల్గించివుండవచ్చు; భాషోన్మాదం వారి మనసును బాధించివుండవచ్చు; భాషా విషయంలో కేంద్రపట్ల ప్రజలు దురభిప్రాయపడి వుండవచ్చు. అంతమాత్రాన ఈ సమస్యాపరిష్కారానికి, ప్రాయోపవేశం వంటి మార్గ ప్రయోజనకరమా? దీక్షవహించిందివారి చిత్తశుద్ధిని శంకించే మూర్ఖుడుండడుకాని, రాజకీయంగా, పరస్పరావగాహనతో, క్రమంగా పరిష్కారం కావలసిన ఈ విషయానికై, ఈ వృద్ధఋషి అంత కఠోరదీక్ష వహించడం అనవసరమనే నా అభిప్రాయం.

ప్రాయోపవేశ విరమణకు వినోబాజీ మూడుసూత్రాలు సూచించారు. హిందీ ప్రాంతంమీద ఇంగ్లీషును, హిందీయేతర ప్రాంతంమీద హిందీని రుద్దకూడదు; భాషా సమస్య పరిష్కారానికి హింసావిధానాన్ని అనుసరించరాదు. ఈ సూత్రాలన్నిటిని ముఖ్యమంత్రులందరూ ఆక్షేపణ లేకుండా ఆమోదించారు. అసలు వినోబాజీ సూచనలలో క్రొత్తపరిష్కారమార్గం ఏమున్నదో బోధపడదు.

వినోబాజీ అభిప్రాయపడినట్లు ముఖ్యమంత్రుల చేతిలో ఏమీలేదు. వారి అభీష్టానుసారం జరిగేట్లుంటే మద్రాసు రాష్ట్రం అంత అరాజకంపాలుకాదు. ఇతర రాష్ట్రాలలో వ్యతిరేకోద్యమాలు ప్రారంభంకావు. ప్రాంత, పార్టీ, వర్గ భేదాలు లేకుండా అన్ని తలలూ ఒకచోట చేరి సామరస్యంగా ఒక మార్గాన్ని వెతకవలసిన సమస్యయిది. అలాంటి పరిష్కారాన్ని కేంద్ర ప్రభుత్వాధిపతులు సాధ్యం చేయగలిగినప్పుడే శాశ్వతంగా సత్ఫలితముంటుంది.

---

## టెండరు నోటీసు

*

1965–66 సంవత్సరములో నెల్లూరు జిల్లాలోని గూడూరు, గవర్నమెంటు గ్లాసు ఫ్యాక్టరీకి కావలసిన ముడిసరుకులు మొదలగునవి సరఫరా చేయుటకున్నూ, సామానులు గూడూరు రైల్వేస్టేషనునుండి లారీ బుకింగు ఆఫీసునుండి ఫ్యాక్టరీకిన్నీ, ఫ్యాక్టరీనుండి రైల్వేస్టేషనుకున్నూ, లారీ బుకింగు ఆఫీసులకు తోలుటకున్నూ 19–3–65 తేది సాయంకాలము 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. కావలసిన వస్తు వివరములున్నూ సరఫరాచేయుటకుగల నిబంధనలున్నూ M. O. ద్వారా (అమ్మకపు పన్నుతోకలిసి) రూ. 2–04 పైసలు చెల్లించి గ్లాసు టెక్నాలజిష్టు, గవర్నమెంటు గ్లాసుఫ్యాక్టరి, గూడూరు, నెల్లూరుజిల్లా వారివద్దనుండి పొందవచ్చును. పై సొమ్ము వాపసు యివ్వబడదు.

---

## టెండరు నోటీసు

*

గూడూరు గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీకి 1965–66 సంవత్సరమునకు ఈ క్రింద తెలిపిన స్టోర్సు, ముడిసరకులు సప్లయిచేయుటకు, సీలువేసిన టెండర్లు 20–3–65 తేదీ ఉదయం 11 గంటల లోగా కోరబడుచున్నవి. నెల్లూరుజిల్లా, గూడూరు గవర్నమెంటు సిరమిక్‌ఫ్యాక్టరీ, సిరమిక్ ఎక్స్‌పర్టువారినుండి 19–3–65 తేదిలోగా కావలసిన సరకుల వివరములు, సప్లయి షరతులు, మరియు యితర వివరములుగల స్పెసిఫికేషన్లు కావలసినవారు అమ్మకపు పన్నుతోసహాచేరి రూ. 2–04 పై. మనీఆర్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్ము తిరుగ వాపసు యివ్వబడదు.

1. సప్లయి:- (1) చైనాక్లే (2) బాల్‌క్లే (3) క్వార్ట్జు (4) ఫెల్స్‌పార్ (5) ఎండుగడ్డి (6) ఫిల్టరుక్లాత్ (7) వర్నీష్‌ఆయిలు

2. గూడూరు రైల్వేస్టేషనునుండి గవర్నమెంటు సిరమిక్ ఫ్యాక్టరీకి, ముడిసరకులు, వాగన్లనుండి దించి ఫ్యాక్టరీకి రవాణాచేసి నెట్టుగట్టుటకు.

3. ఫ్యాక్టరీలో కాలిన బొగ్గునుండి సిండర్లు వేరుచేసి వాటిని కొనుగోలు చేయుటకు.

—డైరెక్టరు,
వాణిజ్య పరిశ్రమలశాఖ, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాద్.

---

## నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

O. S. No. 103 of 1964

అడపాల కోటమ్మ —వాది.

1. బండారు శివరామిరెడ్డి వగైరాలు —ప్రతివాదులు.

1. బండారు శివరామిరెడ్డి 3. సలబం అన్నమ్మ (భర్త రామిరెడ్డి) గారలకు యిందువల్ల తెలియజేయడమేమనగా—

పై నెంబరు వాది సిమీద అడుమానం దస్తావేజునుబట్టి దావా చేసియున్నది. ఇందునుగురించి మీకేమైనా ఆక్షేపణ లున్నయెడల పై కోర్టువారియెదుట 25–2–65 తేదిన పగలు 10 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు డిక్రీ యివ్వబడును.

—జే. వెంకయ్యనాయుడు,
వాది అడ్వకేటు.

---

## టెండరు నోటీసు

### శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానము

### మూలపేట, నెల్లూరు.

ఈ క్రింది పనులకు సీల్డు టెండర్లు 6–3–65 తేది సాయంత్రము 2 గం. నుండి 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరుదారులు సదరు డిపాజిట్ మొత్తమును దేవస్థానం ఆఫీసులో అదేరోజు చెల్లించి టెండర్లు దాఖలు చేయవలయును. సదరు సీల్డు టెండర్లు అదేరోజు సాయంత్రం 4–30 గంటలకు నెల్లూరు జిల్లా దేవాదాయ ధర్మాదాయముల అసిస్టెంటు కమీషనరుగారి సమక్షమున తెరువబడును. టెండరుదార్లు పనిపేరు వ్రాసి దానికి ఎదురుగ, శాంక్షను కాబడిన మొత్తంపై తగ్గింపు టెండరు మొత్తమువ్రాసి పంపవలెను.

| పని పేరు | ఎస్టిమేటు మొత్తం | శాంక్షను కాబడిన మొత్తం | డిపాజిట్ మొత్తం |
|---|---|---|---|
| 1. శ్రీవారి దేవస్థానం, దక్షిణ వైపు ఖాళీస్థలమునకు ప్రహరీగోడ కట్టుట– | రు. 10000/- | రు. 8681/- | రు. 500/- |
| 2. పై ప్రహరీ గోడల ఆవరణ మందుండు ఖాళీస్థలములో 2అ. మేరకు గ్రావెల్ తోలి మట్టము చేయుట. | రు. 5700/- | రు. 4898/- | రు. 285/- |

—వేలూరు ఆదిశేషయ్య, మేనేజింగ ట్రస్టీ,
శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానము, మూలపేట, నెల్లూరు.

---

త్వరలో

నిర్మల

DELUXE

కాఫీపొడి

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A P)